ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ఉదయం ★★ Telephone: 1343

చందాలేట్లు

	పిరెంటో ద్వారా రు. న. పై	పోస్టు ద్వారా రు. న. పై
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌సెట్, లైన్ బ్లాకులు
సకాలంలో చేసియ్యగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 5 : : సంచిక 8 | విజయవాడ, జులై 8, 1964 బుధవారం | 6 పేజీలు : : 8 పైసలు

రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక సంస్థ

వచ్చే మామూలు రోజుల నాటికి ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు

ఢిల్లీలో యంత్రాల సహాయంతో ఇటుకలను తయారుచేసే కర్మాగార నిర్మాణానికి ఇండియా, రుమేనియాల మధ్య కుదిరిన ఒప్పందంపై ఈ నెల నాలుగవ తేదీన సంతకాలు జరిగినప్పటి ఫొటో

మద్రాసు సమావేశంలో అక్కుళ్ళు బియ్యం గరిష్ఠ ధర క్వింటాల్ 66 రూపాయలుగా నిర్ణయించే అవకాశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 7—

వచ్చే మామూలు కాలంలో మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు చేయడానికి వీలుగా ప్రభుత్వ వాణిజ్య సంస్థను నెలకొల్పగలరని నే డిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వం ఈ దృష్టితో అవసరమయిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పుడు రైతులనుంచి ధాన్యం కొనుగోలుచేయడానికి వీలు కలుగుతుంది.

దరల స్థిరీకరణ సాధనకు ఈ చర్య దోహదమివ్వగలదని భావిస్తున్నారు.

మద్రాసులో రేపు జరగనున్నదక్షిణమండలం సివిల్ సప్లయిల కమిషనర్ల సమావేశంలో బియ్యం ధరలను నిర్ణయిస్తారు

సర్కార్ జిల్లాలలో అక్కుళ్ళు బియ్యం గరిష్ఠ ధరను క్వింటాల్ 66 రూపాయలుగా నిర్ణయించగలరని భావిస్తున్నారు.

వచ్చే మామూలు లోగానే ధాన్యం ధరను కూడా నిర్ణయించగలరని తెలుస్తున్నది. క్వింటాల్ 40 రూపాయలు గరిష్ఠ ధరగా నిర్ణయించవచ్చునని కూడా తెలుస్తున్నది.

విద్యార్థులు లేని విద్యాలయానికి 50 వేలు ఖర్చు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, జులై 7— మైసూరు రాష్ట్రంలోని రాయచూరులో విద్యార్థులు లేని ఒక వృత్తి శిక్షణ పాఠశాలకు 1960-63 సంవత్సరాల మధ్య 50 వేల రూపాయలు ఖర్చు అయినట్లు ఆడిట్ రిపోర్టులో వెల్లడయింది.

ఈ పాఠశాలలో 1960 - 61 లో విద్యార్థులు లేరట. 1961-62 లో కూడా పైర్‌మెన్ శిక్షణ తరగతిలో విద్యార్థులు చేరలేదట.

అయితే, 1960-63 మధ్య అధ్యాపకులకు, యితర సిబ్బందికి, యితర ఖర్చుల క్రింద 50 వేల రూపాయలు ఖర్చు అయిన వట.

ఆహార ధాన్యాల అక్రమ రవాణా

రాజస్థాన్‌లో 25 మంది అరెస్టు

కోట, జులై 7 — రాజస్థాన్ ప్రభుత్వం ఉత్తర్వులను ఉల్లంఘించి ఇతర రాష్ట్రాలకు ఆహార ధాన్యాలు ఎగుమతి చేశారన్న ఆరోపణపై రాష్ట్ర ధాన్యం వ్యాపారుల సంఘం అధ్యక్షుని, మరి 24 మంది వ్యాపారులను నిన్న పోలీసులు అరెస్టు చేశారు.

రోడ్డు రవాణా సంస్థ బస్సుఛార్జీల సవరణ

రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి) హైదరాబాద్, జులై 7—

రాష్ట్ర మంత్రివర్గం నేటి సాయంకాలం ఇక్కడ సమావేశమై రోడ్డు రవాణా సంస్థ హరి బస్ ఛార్జీలను సవరిస్తూ ఒక నిర్ణయం తీసికొన్నది.

ప్రస్తుతంవున్న 4 పైసల ఛార్జీని 35 పైసలకు37నుంచి 31కి, 30నుంచి 30కి,31 నుంచి 30కి, 28నుంచి 25కి బస్సు ఛార్జీలు తగ్గించారు. 25 పైసలు ఛార్జి వున్నచోటికి ఎట్టి మార్పు వుండదు, 22½ పైసల ఛార్జీని 20పైసలకు తగ్గించారు. 16 పైసల ఛార్జీని 15 పైసలకు తగ్గించారు.

19 పైసలు ఛార్జి వున్న చోటికి 20 పైసలు, తొమ్మిది పైసలు ఛార్జీని పది పైసలకు, ఆరు పైసల ఛార్జీని ఏడు పైసలకు పెంచారు.

కొత్త ఛార్జీలు త్వరలో ప్రవేశపెట్టబడగలవని అధికార ప్రతినిధి ఒకరు విలేకరులకు తెలిపారు.

మూడు సందర్భాలలో తప్ప, మిగిలిన చోట్ల బస్సు ఛార్జీలను తగ్గించారు.

ఆల్కహాల్‌పై సుంకం తగ్గింపు

రసాయనిక పదార్థాల తయారీకి ఉపయోగించే ఆల్కహాల్‌పై సుంకాన్ని గాలనుకు రూపాయి నుంచి వీలీఓర్‌కు రెండు పైసలకు తగ్గించాలని కూడా మంత్రి వర్గం నిశ్చయించింది.

1962లో విధింపబడిన గాలనుకు రూపాయి సుంకం చాల అధికమైనదిగా భావింపబడిందని ప్రభుత్వానికి పెక్కు విజ్ఞప్తులు అందజేయబడినవని, దానిపై సుంకం తగ్గింపుకు సూచనలు చేయడానికి కమిటీ ఏర్పాటు చేయబడిందని, ఆ కమిటీ సిఫార్సుల ననుసరించి ఈ నిర్ణయం గైకొనబడిందని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

ముఖ్యంగా ఆర్థిక, గణాంకశాఖ వారి కోసం లక్ష 90 వేల రూపాయల పెట్టుబడి ధనంతో మరొక చిన్న ప్రింటింగ్ ప్రెస్ స్థాపించాలని కూడా మంత్రివర్గం నిశ్చయించింది.

హైదరాబాద్ సమీపంలో పోలీస్ ట్రెయినింగ్ కళాశాల

ఇక్కడకు అయిదుమైళ్ళ దూరం వున్న ఖతేదాన్ గ్రామంలో పోలీసు ట్రెయినింగ్ కళాశాల స్థాపనకు 200 ఎకరాల స్థలం కేటాయించాలని కూడా మంత్రివర్గం మరొక నిర్ణయాన్ని గైకొన్నది.

భారతీయ సైనికుల "లిటిగేషన్ చట్టం" సవరణకు పుట్టించిన ఒక బిల్లునుకూడా మంత్రివర్గం ఆమోదించింది.

ఆంధ్రకోపరేటివ్ మార్కెటింగ్ సమాఖ్యకు 60లక్షలు హామీ

వినియోగదారుల సహకార సంఘాలకు సప్లయి చేసే నిమిత్తం ఆంధ్ర కోపరేటివ్ మార్కెటింగ్ సమాఖ్యకు 60 లక్షల రూపాయలకు హామీవుండాలని మంత్రి వర్గం నిశ్చయించింది

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సభ్యులకు ప్రయాణపు భత్యం

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సభ్యులకు ప్రయాణపు భత్యం కింద 75 రూపాయలు "సిటింగ్ అలవెన్సు" కింద 50 రూపాయలు ఇవ్వాలని కూడా మరొక నిర్ణయం తీసుకున్నారు.

మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ల కాన్ఫిడెన్షియల్ ఫైల్సును ప్రజారోగ్యశాఖ డైరెక్టర్‌కు పంపడానికి ముందు మునిసిపల్ పరిపాలనశాఖ డైరెక్టర్ సంతకం వుండాలని కూడా మరొక నిర్ణయం చేయబడింది.

శ్రీ సంజీవరెడ్డి హైదరాబాద్ రాక

హైదరాబాద్, జులై 7 —కేంద్ర ఉక్కు, గనులు శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేటి ఉదయం యిక్కడకి వచ్చారు.

ఆయన నాలుగు రోజులపాటు ఈ ప్రాంతంలో వుండగలరు.

జిల్లా పరిషత్తుల అధ్యక్ష పదవులకు కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం సందర్భంలో ఆయన ఈపర్యటనకు వచ్చినట్టు భావించబడుతున్నది.

ఈఎన్నికలు జులై 20వ తేదీనాటికి జరగగలవు.

అసెంబ్లీలో ఛలోక్తులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 7—నేటి అసెంబ్లీ సమావేశంలో ఒక సందర్భంలో స్పీకర్ శ్రీ వి. వి. సుబ్బారెడ్డి ఇలా అన్నారు :

"సమితి ఎన్నికల సందర్భంలో వోట్లను "కాన్సంట్రేషన్ క్యాంపులలో" పెడతారనేది అందరికీ తెలిసిందే.

"శ్రీ గోపాల కృష్ణయ్యగారన్నట్టు పంచాయతీ ఎన్నికలకు, సమితి ఎన్నికలకు మధ్య గడువు మూడు నాలుగు రోజులకు తగ్గిస్తే, ఈ కాన్సంట్రేషన్ క్యాంపులకయ్యే ఖర్చు కూడా తగ్గుతుందేమో!"

మొరదాబాద్ జిల్లాలోని టిఫీ గ్రామం కొలది రోజుల క్రితం "గ్రామదానం"గా లభించినట్టు ఇందోర్‌లోని సర్వోదయ వర్గాల వారు వెల్లడించారు.

అస్థిపంజరాల గుహ

నేపాలీ సరిహద్దు గ్రామం సమీపంలో బయల్పడిన వైనం

విథోరీఘర్, జులై 7— టిబెట్ సరిహద్దులో వున్న ఆఖరి భారతీయ గ్రామమైన గర్బియాంగ్‌కు ఆరు మైళ్ళ దూరంలో నేపాలీ సరిహద్దు గ్రామం టింకర్‌లో సమీపంలోని ఒక గుహలో మానవ అస్థిపంజరాలు లెక్కకు మిక్కుటంగా వున్నట్టు గొర్రెల కాపరులు కనుగొన్నారు.

కొన్ని అస్థిపంజరాలకు దుస్తులు కూడా వున్నవట. క్రీస్తుశకం నాలుగైదు శతాబ్దాల మధ్య నేపాల్‌లో విలసిల్లిన నిమికోటే నాగరికతకు చెందిన ఒక చిన్న గ్రామం ఈ టింకర్ అని భావిస్తున్నారు.

నిమికోటే నాగరికతను గురించి జపానీయులు కొంత కాలంగా పరిశోధనలు జరుపుతున్నారు. ప్రస్తుతం బయల్పడిన అస్థిపంజరాల వల్ల పూర్తి కేదైనా కొత్త సమాచారం లభించవచ్చునని ఆశిస్తున్నారు.

పంచాయతీ సమితుల పునర్విభజన

ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు చెల్లనేరదని హైకోర్టు తీర్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 7—

రాష్ట్రంలో పంచాయతీ సమితుల పునర్విభజన విషయమై ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు చెల్లనేరదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్‌బెంచి వారు నేడు తీర్పు చెప్పారు.

కొన్ని సమితులను రద్దుచేసి వాటిలోని గ్రామాలను యితర సమితులలో చేర్చే అధికారం ప్రభుత్వానికి లేదని డివిజన్ బెంచి న్యాయమూర్తులు శ్రీ పి. జగన్మోహనరెడ్డి, శ్రీ షెర్వుద్దీన్‌లు ఈ తీర్పు నిచ్చారు.

సమితులు రద్దు అయిన జిల్లాలలో ఈ తీర్పు ఫలితంగా ఈ ఎన్నికలు చెల్లనేరవు.

రాష్ట్రంలోని మొత్తం 331 పంచాయతీ సమితులలో 221 పంచాయతీ సమితుల పునర్విభజన జరిగింది. ఇప్పుడు హైకోర్టు తీర్పు ఈ 221 పంచాయతీ సమితులకు వర్తిస్తుంది.

హైకోర్టు ఉత్తర్వును గురించి నేడు అసెంబ్లీలో యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ కె. వి. నారాయణరెడ్డి ప్రస్తావించారు.

దానిపై ప్రభుత్వం ఏమిచేయదలచుకొన్నదని శ్రీ నారాయణరెడ్డి స్పీకర్‌ను ప్రశ్నించగా స్పీకర్ ఏమీ సమాధానం ఇవ్వలేదు.

అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు ఒక ప్రకటన చేస్తూ ప్రభుత్వం హైకోర్టు తీర్పును గౌరవించి తిరిగి ఎన్నికలు జరపాలని, అంతేకాని ఎన్నికలు చెల్లగలవని ప్రకటిస్తూ సవరణ తీసుకురాకూడదని కోరారు.

ముఖ్యమంత్రి ప్రకటన

హైకోర్టు తీర్పు వల్ల చెల్లకుండాపోయిన పంచాయతీ సమితుల ఎన్నికలను త్వరపరచడానికి ప్రభుత్వం తగు చర్యలు గైకొనగలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం పత్రికా ప్రతినిధులతో అన్నారు.

నేడు ప్రాంతీయ సంఘానికి సమర్పించబడిన సమితుల, పరిషత్తుల బిల్లుకు సవరణ తీసుకువచ్చే మేరకు బిల్లు త్వరలో అసెంబ్లీలో ప్రతిపాదించబడగలదని ఆయన వివరించారు.

మధ్యప్రదేశ్‌లో భూదానంగా లభించిన గల 378 ఎకరాలను భూమిలేని 112 కుటుంబాలకు దారిని పంచిపెట్టినట్టు ఇందోర్ వార్త.

కాశ్మీర్ వివాదంలో ఇరాన్ రాజు మధ్యవర్తిత్వం

వార్త నిరాధారమని టెహరాన్ ఖండన

టెహరాన్, జులై 7—కాశ్మీర్ వివాదంలో మధ్యవర్తిత్వం నెరపగలమని ఇరాన్ రాజు సూచించినట్టు వచ్చిన వార్తలను ప్రభుత్వ వర్గాలవారు నిన్న రాత్రి ఖండించారు.

అంకారాలో రెండు రోజులపాటు జరిగిన ఇరాన్, పాకిస్తాన్, టర్కీ విదేశాంగ మంత్రుల సమావేశంలో ఈ మధ్యవర్తిత్వ సమస్య ఉత్పన్నం కాలేదని ఆ వర్గాలవారు చెప్పారు. ఆ సమావేశం ముగిసిన తర్వాత వెలువడిన సంయుక్త ప్రకటన భద్రతాసంఘం తీర్మానాలకు, కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికారం హక్కుకు అనుగుణంగా కాశ్మీర్ సమస్య సత్వరమే పరిష్కారం కావాలని మాత్రమే సూచించారు.

మలేసియాకు కామన్వెల్త్ రాజ్యాల సహాయం

లండన్ సమావేశంలో కోరగలనని టుంకు ప్రకటన

లండన్, జులై 7—ఇండోనేసియా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి కామన్వెల్త్ సభ్యుల నుంచి ఎక్కువ సహాయాన్ని తాను కోరగలనని మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్ నిన్న ఇక్కడ చెప్పారు.

కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొనడానికి ఆయన నిన్న ఉదయం ఇక్కడకు వచ్చారు.

తాము చాలా ప్రమాదకరమయిన శత్రువును ఎదుర్కొంటున్నామని, అతనికి సోవియెట్ యూనియన్ అండదండలు కలవని ఆయన అన్నారు. టుంకు అబ్దుల్ రహ్మాన్ ఇంకా ఇలా అన్నారు :

"స్వేచ్ఛా స్వాతంత్ర్యాలపట్ల విశ్వాసం కలవారందరూ మమ్మల్ని బలపరచాలి.

"కమ్యూనిస్టుల దాడిని ఎదుర్కొంటున్నందువల్ల అందరూ మాకు సహాయం చేయాలి. ఈ పోరాటంలో మేము విజయం సాధించాలంటే విదేశాల నుంచి మేము సహాయం పొందవలసి వుంటుంది. ప్రస్తుత సమయంలో మాకు సైనికులు అవసరంలేదు మాకు కావలసింది ఆర్థిక సహాయం, పరికరాలు ముఖ్యంగా హెలికాప్టర్లు."

సేలంలో జులై అరవ తేదీన సంభవించిన అగ్ని ప్రమాదంలో 13 గృహాలు పరశురామప్రీతి అయినవి. ఇద్దరు వ్యక్తులకు ఒళ్ళు కాలింది.

సికింద్రాబాద్ కేంద్రంగా ప్రత్యేక రైల్వేమండలం

చర్చల నిమిత్తం హైదరాబాద్‌కు నేడే రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధుల ఆగమనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 7—

సికింద్రాబాద్ కేంద్రంగా ప్రత్యేక రైల్వే మండలాన్ని ఏర్పాటు చేయడాన్ని గురించి రేపు ఇక్కడ చర్చలు జరుగనున్నవి

ప్రభుత్వప్రతినిధి ఒకరు నేటి సాయంత్రం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ ప్రత్యేక రైల్వే మండలం ఏర్పాటుకు గల అవకాశాలను గురించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరిపే నిమిత్తం రైల్వే మంత్రిత్వశాఖకు, రైల్వే బోర్డుకు చెందిన ప్రతినిధులు రేపు యిక్కడకు వస్తున్నారని తెలిపారు.

ఇలా ప్రత్యేక రైల్వే మండలాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించిందని కూడా ఆ ప్రతినిధి వివరించారు.

తెనాలిలో అతివాద కమ్యూనిస్టుసదస్సుప్రారంభం

సిసలైన పార్టీకి యిప్పుడే నాంది ప్రస్తావన జరుగుతున్నట్టుముజఫర్ అహమ్మద్ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) తెనాలి, జులై 7—

"ఈ అరుణ పతాకాన్ని ఆవిష్కరించడంతో మన పార్టీ చరిత్రలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించుదాం. సిసలైన భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి నాంది ప్రస్తావనం చేద్దాం" అని 80 సంవత్సరాల వృద్ధుడు, 1924 లో ఇండియాలో కమ్యూనిస్టు పార్టీని స్థాపించిన వారిలో ఒకరైన ముజఫర్ అహమ్మద్ నేటి సాయంత్రం ఇక్కడ పేర్కొన్నారు.

అఖిల భారత అతివాద కమ్యూనిస్టు పార్టీ సదస్సు ప్రారంభం సందర్భంలో ఇక్కడ "కాకేశ్వరనగర్" ప్రాంగణంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన పిదప శ్రీ ముజఫర్ అహమ్మద్ పైవిధంగా పేర్కొన్నారు. సదస్సు అయిదు రోజులపాటు ఇక్కడ జరుగుతుంది.

సదస్సుకు నేటి సాయంత్రానికి దేశమంతట నుంచి వచ్చిన 135 మంది ప్రతినిధులలో శ్రీయుతులు ఎ. కె. గోపాలన్, హర్కిషన్‌సింగ్, జ్యోతిబాసు, ప్రబోధ్‌దాస్, పి. రామమూర్తి ప్రభృతులు కూడా వున్నారు. శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేటి రాత్రికి ఇక్కడకు రానున్నారు.

నేటి ఉదయం స్టేషన్ వద్ద వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రతినిధులకు "అతి నిరాడంబరంగా" స్వాగతం ఏర్పాట్లు చేశారు. ప్రతినిధులకు స్వాగతం ఇవ్వడానికి వచ్చిన వారిలో శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ మోటూరి హనుమంతరావు కూడా వున్నారు.

జాతియోద్యమ చరిత్రలో అనేక ఉజ్వల ఘట్టాలకు నిలయమైన తెనాలి పట్టణంలో చెప్పుకోదగిన ఉత్సాహ వాతావరణం కానరాలేదు.

పోలీసు కాల్పులకు విద్యార్థి మృతి

నిర్మల్‌లో సంఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 7 —నేడు అదిలాబాద్ జిల్లాలోని నిర్మల్‌లో పోలీసు కాల్పుల వల్ల 14 సంవత్సరాల విద్యార్థి మరణించాడు. మరి 15 మందికి గాయాలు తగిలాయి. గాయపడిన వారందరిని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చినట్టు అధికార సమాచారం వల్ల తెలియవచ్చింది.

ఒక దుకాణా దారుడు విద్యార్థిపై చేయి చేసు కొన్నందువల్ల విద్యార్థులంతా కలసి దుకాణాదారునిపై దాడి జరిపారని. వారు దుకాణంలోనికి బలవంతంగా ప్రవేశించి, ఆ భవనానికి నిప్పు అంటించడానికి ప్రయత్నించారని చెప్పబడుతున్నది.

ఈ సందర్భంలో గుంపును చెదర గొట్టడానికి పోలీసులు జరిపిన లాఠీఛార్జీ విఫలమై నందువల్ల, పోలీసులు కాల్పులకు దిగినట్టు తెలియవచ్చింది.

షాంబేకు కాంగో ప్రధాని పదవి

సమితి నిర్ణయాలకు విరుద్ధమని మాస్కో విమర్శ

మాస్కో, జులై 7—షాంబే కాంగో తిరిగి రావడం ఆ దేశంలో శాంతికి ప్రమాదకారి మాత్రమే గాక, భద్రతాసంఘం, జనరల్ అసెంబ్లీ నిర్ణయాలకు కొత్త సవాలే అని సోవియెట్ ప్రభుత్వం నిన్న రాత్రి వ్యాఖ్యానించింది.

కాంగోలో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా షాంబేను "ఆహ్వానించడం"పై సోవియెట్ యూనియన్ పై విధంగా అభిప్రాయ పడింది. ఈ విషయాన్ని సమితిలో తమ ప్రతినిధి పోరాంకో ద్వారా సమితి ప్రధానకార్యదర్శి ఉథాంట్‌కు అందజేసినట్టు టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

కాంగోలో తమ విద్రోహ కార్యకలాపాలను కప్పి పుచ్చుకొనడానికి కొన్ని సంవత్సరాలుగా సమితి పతాకను ఉపయోగించుకొన్న "సామ్రాజ్యవాదులు" కాంగో స్వాతంత్ర్యం, సమగ్రతపై కొత్త కుట్ర జరుపుతున్నారని, దాన్నిచూస్తూ తాము మిన్నకుండకూడదని సోవియెట్ యూనియన్ స్పష్టం చేసింది.

విద్యాభివృద్ధికి పథకాలను రూపొందించే నిమిత్తం యూనివర్సిటీలలో ప్రణాళికా సంఘాలను ఏర్పాటుచేసే విషయమై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ కొఠారి కొన్ని వివరాలను పంపినట్టు చివరి వార్త.

పొగాకు మహాసభ

(ది. 9-7-1964 గుంటూరు ఎ. సి. కాలేజీలో)
ఉదయం 9 గంటలకు

ప్రారంభకులు : గౌ॥ శ్రీ మనూభాయి షా
(కేంద్ర వాణిజ్య శాఖామాత్యులు)

అధ్యక్షులు : గౌ॥ శ్రీ కొత్త రఘురామయ్య
(కేంద్ర సప్లయి శాఖామాత్యులు)

కేంద్ర డిప్యూటీ మంత్రులు శ్రీయుతులు S. V. రామస్వామి, షా నవాజ్‌ఖాన్, D. R. చవాన్, వివిధ శాఖలకు చెందిన ప్రధానోద్యోగులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖామాత్యులు గౌ॥ శ్రీ A. బలరామరెడ్డిగారు పాల్గొనగలరు.

అసంఖ్యాకంగా నాటు వర్జీనియా పొగాకు రైతులు, పాల్గొన ప్రార్థన. ఇట్లు.

ఆహ్వాన సంఘము.

1964 జులై 8 బుధవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ చతుర్దశి
చతుర్దశి : రా॥ 8_33
మృగశిర : మ॥ 1_29
వర్జ్యం : రా॥ 8_56 నుంచి 10_21 వరకు

1964 జులై 9 గురువారం
శ్రీ క్రోధినామ సంవత్సర
జ్యేష్ఠ అమావాస్య
అమావాస్య : సా॥ 5_01
ఆరుద్ర : మ॥ 10_46
వర్జ్యం : రా॥ 9_28 నుంచి 10_54 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

కుల, మత రాజకీయ పక్షాలు

మతమో, కులమో ప్రాతిపదికగాగల రాజకీయ పక్షాలను పూర్తిగా నిషేధించాలన్న సూచనను శ్రీ మహావీర్ త్యాగి, శ్రీ ఎ. యం. తారిక్ వ్యతిరేకించడం శోచనీయం. కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నియమించిన అజిత్ ప్రసాద్ జెయిన్ కమిటీ సభ్యులలో ఈ ప్రతిపాదనను వ్యతిరేకించిన సభ్యులు వీరిద్దరే! తక్కిన వారందరు కలిసి చేసిన సూచనతో తాము ఏకీభవించలేక పోవడానికి వీరుభయులు చెప్పిన కారణం అంత సమంజసమైనదిగా తోచడం లేదు.

మతమో, కులమో ప్రాతిపదికగాగల రాజకీయ పక్షాలను నిషేధిస్తే, ప్రతిపక్షాలను అణగదొక్కడానికే కాంగ్రెసు ఈ యత్నం యత్నిందని ఆ పార్టీల వాదన. విమర్శించడం తప్పక పోవచ్చు. కాని. అంత మాత్రంచేత భారత రాజ్యాంగ లక్ష్యాలలో అతి ముఖ్యమైనదానికి—జాతి మత, కుల విభేదాలకు అతీతమైన సమాజ సంఘాన్ని నిర్మించాలనే లక్ష్యానికి—వ్యతిరేకంగా ప్రారంభించబడిన రాజకీయ పక్షాలను నిషేధించడానికి సంకోచించడం ఆ రాజ్యాంగ విధానంపట్ల ఘోరాపచారం కాదా?

మతాలు, కులాలు కాంగ్రెసు రాజకీయాలలో సయితం ప్రాధాన్యం వహిస్తున్నవనడం—అది లజ్జాకరమైన విషయమైనా—సత్యాన్ని పాటించేవారు కాదనలేని విషయం. ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించడంలో స్థానిక మతాలను, కులాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలను చేయడం సంభవిస్తున్నది. అయితే, ఈ విషయాన్ని కాంగ్రెసువారు బహిరంగంగా అంగీకరించరు. అది కపటమే కావచ్చు. అయితే, తాము చేస్తున్న పనికి తామే లజ్జపడక పోతే కపట నటన చేయవలసిన అగత్యం కలదన్న విషయాన్ని గుర్తించాలి.

జాతి మత, కుల విభేదాలు తగ్గడానికి బదులు పెరుగుతున్నందుకు విచారించడానికి మారుగా, వాటిని స్థిరంగా, బలంగా నిలపడానికి ప్రయత్నించేవారు అందుకోసం రాజకీయ పక్షాలను ప్రారంభిస్తే, వాటిని నిషేధించకపోవడం నైతిక దౌర్బల్యాన్నే సూచిస్తుంది. ఆక్షేపణలు రావచ్చునని, ఆరోపణలు జరపవచ్చునని, కర్తవ్య పరిపాలనకు సంకోచించడం నైతిక దౌర్బల్యం కాకపోతే మరేమిటి?

అజిత్ ప్రసాద్ జెయిన్ కమిటీ చెప్పినట్టు, మతమో, కులమో ప్రాతిపదికగాగల రాజకీయ పక్షాలను నిషేధించడానికి భారత రాజ్యాంగ నిబంధనలు అడ్డు రావు. ఆ చర్యకు అడ్డు వచ్చే నిబంధనలు రాజ్యాంగ విధానంలో నిజంగా వుంటే, వాటిని సవరించడానికి చర్య తీసుకోవాలి.

జాతి, మత, కుల విభేధాల ప్రాతిపదికగాగల రాజకీయ పక్షాలను నిషేధించాలన్న ప్రతిపాదన ఓంప్రథమంగా 1962 నాటి జనరల్ ఎన్నికలకు కొంచెం ముందుగా జరిగింది. అప్పుడు ఆ చర్య తీసుకొని వుంటే, కాంగ్రెసు ఉద్దేశాలను దాని అభిమానులైనా శంకించడానికి కొంత ఆస్కారం వుండేది. ఇప్పుడైతే, అట్టి ఆస్కారం లేదు. అయినా, కొందరు శంకిస్తే, వారిని కాంగ్రెసు లక్ష్యపెట్ట నక్కర లేదు

శ్రీ త్యాగి, శ్రీ తారిక్‌ల హెచ్చరికను పాటించక, జెయిన్ కమిటీ సూచనలను కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఆమోదించాలి; వాటికి అనుగుణమైన శాసనాన్ని త్వరలో చేయించడానికి కాంగ్రెసు ప్రభుత్వం చర్య తీసుకోవాలి.

కమ్యూనిస్టు పార్టీలో సమైక్య సాధన కృషి

అతివాద పక్షానికి కేంద్ర కార్యవర్గం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 7—కమ్యూనిస్టు పార్టీలో సమైక్యాన్ని పునరుద్ధరించడానికి పార్టీ కేంద్ర సెక్రటేరియట్ నిన్న ఇక్కడ జరిపిన సమావేశంలో లోగడ జాతీయ సమితి చేసిన సూచనలను పునరుద్ఘాటించింది.

కమ్యూనిస్టు పార్టీలో తిరుగుబాటు దారులైన అతివాదవర్గంవారు పోటీ పార్టీని స్థాపించే కార్యక్రమాన్ని విరమించి, సంయుక్తంగా పార్టీ మహాసభను ఏర్పాటుచేయడానికి వీలుగా పార్టీలో సమైక్యాన్ని సాధించడానికి కృషిచేయాలని సెక్రటేరియట్ విజ్ఞప్తిచేసింది.

కేంద్ర సెక్రటేరియట్ నిన్న ఇక్కడ చేసిన ప్రకటనలో క్రిందివిధంగా తెలియజేసింది:

"కేంద్ర సెక్రటేరియట్ ప్రతినిధులు, అతివాదవర్గం ప్రతినిధులతో గతవారంలో చర్చలు జరిపినప్పుడు జాతీయసమితి గత జూన్ 11 న తేదీన జరిపిన సమావేశంలో పార్టీ సమైక్యంపై చేసిన తీర్మానంలోని అంశాల ప్రాతిపదికపై తాము సంప్రతింపులు జరుపుతున్నట్టు స్పష్టంచేశారు. పార్టీలో సమైక్యాన్ని సాధించి తద్వారా సంయుక్తంగా పార్టీ మహాసభను జరపడానికివీలుగా జాతీయ సమితి తీర్మానం సూత్రబద్ధమైన ప్రాతిపదికను కలిగి వున్నదనడం నిర్వివాదాంశం.

(1) జాతీయ సమితి సస్పెండ్ చేసిన 32 మంది సభ్యులుగాని, లేక వారిలో ఎవరుగాని విభిన్న స్థాయిలలో ఏర్పాటు చేసిన పోటీ సంస్థల నుంచి ఉపసంహరించుకొనాలి. (2) జాతీయ సమితికి తిరిగి వచ్చి తాము జాతీయసమితి నిర్ణయాలకు కట్టుబడి వుండడానికి అంగీకరించాలి. సస్పెండ్ చేయబడిన సభ్యులు పై చర్యలు తీసుకున్న వెంటనే వారిపై గైకొన్న క్రమశిక్షణ చర్యలు ఉపసంహరించబడతాయి.

"సస్పెండ్ చేయబడిన సభ్యులు ముందుగా పై చర్యలు తీసుకున్న పక్షంలో, అతివాదుల ప్రతిపాదనలను పరిశీలించి, ఉభయపక్షాలకు అంగీకార యోగ్యమైన పరిష్కారమార్గాలను సాధించవచ్చునని కేంద్ర సెక్రటేరియట్ ప్రతినిధులు తమ చర్చలలో పేర్కొన్నారు.

"కాని సస్పెండ్ చేయబడిన 32 మంది సభ్యుల ప్రతినిధులు పై సూచనలను తిరస్కరించడమేగాక తాము లోగడ చేసిన ప్రతిపాదనలనే పునరుద్ఘాటించారు. ఇప్పటి కేంద్ర సెక్రటేరియట్‌ను రద్దు చేయాలని, పార్టీ చైర్మన్ పదవిని శాశ్వతంగా రద్దునియాలని అతివాదపక్షం ప్రతినిధులు ప్రతిపాదించారు. పార్టీ మహాసభకు ఏర్పాట్లు చేయడానికి వీలుగా ఉభయ పక్షాలకు అంగీకారయోగ్యమయిన కమిటీని ఏర్పాటు చేయాలని, జాతీయసమితి కూడా ఉభయపక్షాల అంగీకారంతోనే తన విధులను నిర్వహించాలని, అంతే తప్ప వివాదాస్పదమయిన సమస్యలపై మెజారిటీ ప్రాతిపదికపై నిర్ణయాలు చేయరాదని, "దాంగే లేఖలపై" దర్యాప్తు జరపడానికి కూడా ఉభయులకు అంగీకారమయిన కమిటీని ఏర్పాటు చేయాలని అతివాదులు వాదించారు.

"కాని సెక్రటేరియట్ ప్రతినిధులు అతివాద పక్షం ప్రతినిధుల వాదనను పూర్తిగా నిరాకరించారు."

ఎర్నాకులం జిల్లాలో వరదలు తగ్గడంతో ఆర్. టి. సి. బస్సుల రాకపోకలు తిరిగి ప్రారంభమైనవి.



పాకకళ

"ప్రభుత్వ విధానాలను పెక్కింటిని స్వతంత్ర పార్టీ నిశితంగా విమర్శించింది"—వార్త.

"నేషనల్ హెరాల్డ్" సౌజన్యంతో

ప్రపంచ రాజకీయాలు

సమష్టి అణ్వస్త్ర దళంపై ఆధిపత్యం సమస్య

లండన్ లేఖ
వాలా తెకిరి

ఒకే సమయంలో అమెరికా, బ్రిటన్‌లలో సాధారణ ఎన్నికలు రావడం దురదృష్టకరమైన విషయమని భావించాలి.

అమెరికాలో ప్రెసిడెంట్ కెనెడీ ప్రభుత్వం కూడా, రెండవసారి వోటర్లవద్దకు వెళ్ళడానికి చివరి మాసాలలో కొంత తికమక పడిందన్న విషయం మిగతా ప్రపంచానికి తెలుసు.

ఎన్నికలకుముందు ప్రచార కార్యక్రమాన్ని ఉధృతం చేసే విధానాన్ని అమెరికా, బ్రిటన్ ప్రభుత్వాలు ఈ సారికూడా అవలంబించ జూస్తున్నవి.

ఎన్నికల వాతావరణంలో ఉద్రిక్త పరిస్థితిని మరింతగా హెచ్చేటట్టు చేసిన పక్షంలో వోటర్లు ప్రభుత్వ పక్షానికే తిరిగి వోటు చేయగలరని అమెరికా, బ్రిటన్ ప్రభుత్వాలలో నమ్మకం వున్నట్టు కనిపిస్తున్నది.

వియత్నామ్‌లో ప్రస్తుత పరిస్థితిని గురించి వివరించ వలసింది అంతగా లేదు. అక్కడ జరిగే పరిణామాలకు అమెరికా మద్దతు కలదని ప్రతివారికి తెలిసినదే.

ఇక యూరప్‌లో వస్తున్న పరిణామాలకు ప్రస్తుతం ప్రధానమయినపాత్ర వహిస్తున్నది బ్రిటన్ అని పేర్కొనాలి.

దీనికికారణం అమెరికా విధానాలను బ్రిటన్, బ్రిటన్ విధానాలను అమెరికా అంగీకరించడంలేదన్నది జగద్విదితం.

ఎప్పుడూ ప్రధాన సమస్యగా వుంటున్న పశ్చిమజర్మనీలో కూడా ప్రెసిడెంట్ పదవికి వచ్చే ఆకురాలు కాలంలో ఎన్నికల్లు జరుగనున్నవి.

(బ్రిటన్, అమెరికాలతోపాటు పశ్చిమ జర్మనీ మూడవదన్నమాట).

పశ్చిమ జర్మనీ తనకు కొంత భూభాగం చెందాలని చేస్తున్న వాదనను పూర్తిగా సమర్థించడాన్ని పశ్చిమ ఖండంలోని మిత్రరాజ్యాలు ఎంతో జాగ్రత్తగా ఇప్పటివరకు దాటవేస్తున్నవి.

కాని గత శుక్రవారం నాడు బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు చేసిన సంయుక్త ప్రకటనలో బెర్లిన్ నగరానికి సంబంధించినంత వరకైనా బాన్ ప్రభుత్వం వాదనను తాము బలపరుస్తున్నట్టు పై మూరు రాజ్యాలు స్పష్టీకరించాయి.

పశ్చిమ జర్మనీకి, బెర్లిన్‌కు మధ్య-అంటే పశ్చిమ బెర్లిన్ కాదు-వుండవలసిన సంబంధాలను పై ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

"పశ్చిమ జర్మనీ, బెర్లిన్‌ల మధ్య సంబంధాలు బెర్లిన్ నగరం ఉనికికి అవసరం, దీనికి బెర్లిన్ నగరంలో నాలుగు అగ్రరాజ్యాలకు గల ప్రతిపత్తికి ఎట్టి సంబంధంలేదు. ఈ ప్రతిపత్తి ఇకముందు కూడా కొనసాగుతుంది."

(బెర్లిన్ నగరంలో మిత్రరాజ్యాలైన అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులకు చెందిన సేనలు, రష్యాకు చెందిన సేనలు వున్నవి).

పశ్చిమబెర్లిన్‌కు ప్రత్యేక ప్రతిపత్తికలదన్న విషయంలో, లోగడ చేసుకొన్న ఒప్పందాన్ని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు ఉల్లంఘిస్తున్నట్టు తమ సంయుక్త ప్రకటన ద్వారా వెల్లడవుతున్నదని, పశ్చిమ బెర్లిన్ ప్రత్యేక ప్రతిపత్తిని పశ్చిమ ఖండానికి చెందిన మిత్రరాజ్యాలు ఇప్పటివరకు అంగీకరించినవని సోవియెట్ యూనియన్ వెంటనే నిరసన ప్రకటన చేసింది.

పశ్చిమ జర్మన్‌లు, ప్రెసిడెంట్ ఎన్నికల ప్రచారాన్ని, పశ్చిమ జర్మనీలో కొనసాగించాలన్న ఎత్తుగడతో వున్నారని, ఈ చర్య ప్రమాదకరమని రష్యా హెచ్చరించింది.

తిరిగి అలజడి రేకెత్తించడానికి అవకాశం కోసం వేచివున్న పశ్చిమ జర్మన్‌లకు, పశ్చిమ బెర్లిన్‌వారికి మూడు మిత్రరాజ్యాల ప్రకటన దోహదం చేయగలదని కూడా రష్యా తన ప్రకటనలో పేర్కొన్నది.

"నాటో" సమష్టి అణ్వస్త్రదళాన్ని విస్తృతం చేసే పథకం

"నాటో" సమష్టి అణ్వస్త్ర దళం విషయంలో బ్రిటన్ ప్రమాదకరమైన ప్రతిపాదన చేసింది. ఈ ప్రతిపాదనను ఈ వారంలో సమావేశం జరుపుతున్న "నాటో" సమష్టి అణ్వస్త్రదళం కమిటీ పరిశీలిస్తున్నది. 'నాటో' అణ్వస్త్రదళంలో సమష్టి అణ్వస్త్ర నౌకాదళాన్ని కూడా ఏర్పాటుచేయాలని బ్రిటన్ చేసిన ప్రతిపాదనలో పేర్కొనబడింది.

ఈ ప్రతిపాదన ప్రకారం అనేక దేశాలకు (మిత్రదేశాలు) చెందిన వదాతి, వైమానిక దళాలు చేరే అవకాశం లభిస్తుంది. పైగా మరింత అత్యవసరమయిన పరిస్థితులు వచ్చినప్పుడు ఈ సమష్టి అణ్వస్త్ర దళం వివిధ దేశాల అధీనంలో వుండాలన్నది బ్రిటన్ ఉద్దేశం.

కాని ఈ సమష్టి అణ్వస్త్రదళంపై పూర్తి అధికారం తనకే వుండాలని అమెరికా భావిస్తున్నది. అందుచేత బ్రిటన్ ప్రతిపాదన వాషింగ్టన్ ప్రభుత్వానికి నచ్చలేదు. అయితే బ్రిటన్ ప్రతిపాదనకు పశ్చిమ జర్మన్‌లు సుముఖంగా వున్నారు.

గత ఇరవై సంవత్సరాలుగా తన నోరు కట్టివేయబడిందని, బ్రిటన్ పథకంద్వారా ఈ పరిస్థితి తొలగిపోయి అణ్వాయుధాలపై తనకు కూడా అధికారం లభించే అవకాశం వస్తుందని పశ్చిమ జర్మనీ ఉబలాటపడుతున్నది.

"నాటో" సమష్టి అణ్వస్త్రదళం విస్తరణ పథకం విషయంలో తుది నిర్ణయం జరుగకుండా జాగుచేయాలన్న దురుద్దేశంతోనే బ్రిటన్ ఈ కొత్త ప్రతిపాదనను ముందుకు తెచ్చినదని వాషింగ్టన్ ప్రభుత్వం అనుమానిస్తున్నది.

ఎవరు ఏమని భావించినప్పటికి మిత్రరాజ్యాల మధ్య విభిన్న అభిప్రాయాలు, ప్రయోజనాలు కలవన్న వాస్తవాన్ని పూర్తిగా త్రోసివేయలేము. కాని నిప్పుతో చెలగాట మాడడం మాత్రం విన్నలకుగాని, పెద్దలకుగాని శ్రేయస్కరం కాదు.

ఈ నిప్పురవ్వలు బాంబు పరిమాణంలో వుండి, వాటి చుట్టు యుద్ధోన్మాదులు వుండగా వాటితో చెలగాటమాడితే కలిగే ఫలితాలు కూడా అందుకు తగినట్టుగానే వుంటాయి.

ఇప్పటినుంచి ఎన్నికలు ముగిసేవరకు బ్రిటన్, అమెరికా, పశ్చిమ జర్మనీ ప్రభుత్వాలు ప్రతిపక్షాల నిశితమైన విమర్శలకు గురికాకతప్పదు.

బ్రిటన్, పశ్చిమ జర్మనీలు వామపక్షాల విమర్శలను, అమెరికా మితవాద పక్షం విమర్శలను ఎదుర్కొనవలసి వున్నది.

దక్షిణాఫ్రికాలో జాతివివక్ష

వచ్చే ఆకురాలు కాలంలో టోక్యోలో జరుగనున్న ఒలింపిక్ క్రీడోత్సవాలలో అన్ని దేశాలకు చెందిన క్రీడాసంఘాలు పాల్గొంటున్నవి.

దక్షిణాఫ్రికానుంచి వచ్చే క్రీడాసంఘాలు గనుక తమ దేశంలో కొనసాగుతున్న జాతి వివక్ష విధానాన్ని ఖండిస్తూ బహిరంగ ప్రకటన చేయనిపక్షంలో ఒలింపిక్ క్రీడోత్సవాలలో దక్షిణాఫ్రికా క్రీడాకారులను వెలివేయగలమని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఇటీవల జరిపిన సమావేశంలో హెచ్చరించింది.

క్రీడాసంఘాలలో ఈ మార్పు రావడం ముదావహం.

దీనికితోడు దక్షిణ లండన్‌లో ప్రస్తుతం జరుగుతున్న వింబుల్డన్ పోటీలలో రష్యన్ టెన్నిస్ క్రీడాకారుడు మెట్రివెలి దక్షిణాఫ్రికా టెన్నిస్ ఆటగానితో కలసి ఆడడానికి నిరాకరించాడు.

అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ వంటి క్రీడాకూటల సంస్థ పైనిర్ణయాన్ని తీసుకొనడం దక్షిణాఫ్రికా క్రీడాసంఘాలకు గొడ్డలిపెట్టు వంటి చర్య కాగలదనడంలో సందేహంలేదు.

దక్షిణాఫ్రికాలో జాతివివక్ష విధానాన్ని ఖండించిన ప్రతి సంఘర్షణలోను, దానికి పత్రాసుగా వచ్చే బ్రిటిష్ పత్రికలు, రష్యన్ క్రీడాకారుడు మెట్రివెలి చర్యను విమర్శించాయి. కాని ఒలింపిక్ కమిటీ చేసిన నిర్ణయం ఒక్క దక్షిణాఫ్రికాలోని జాతివివక్షణకేగాక, ఈ దేశంలో క్షీణదాఫ్రికా శ్వేత జాతీయులు చర్యలను సమర్థించేవారికికూడా తీవ్రాఘాతమైనది.

రష్యన్ ఆటగాడు మెట్రివెలి మరొక హంగేరియన్ ఆటగాడు, టెన్నిస్ పోటీల నుంచి ఉపసంహరించుకున్నవెంటనే ఇక్కడి మితవాద పత్రికలు క్రింది విధంగా గగ్గోలు పెట్టాయి:

"ఆటల పోటీలను రాజకీయాలకు అతీతంగా వుంచాలి. క్రీడోత్సవాలను సక్రమంగా నిర్వహించాలి."

కాని అతివాద పక్షానికి చెందిన డెయిలీ హెరాల్డు పత్రిక ఆటల పోటీలలో పయిశం రాజకీయాల ప్రమేయం పూర్తిగా వున్నదని పేర్కొన్నది.

రంగుజాతుల క్రీడాకారులపట్ల వివక్షణ చూపుతున్నది, ఒక్క దక్షిణాఫ్రికా ప్రభుత్వమే కాదని నాటో కూటానికి చెందిన దేశాలు కూడా ఇట్టి వివక్షణ చూపుతున్నవని ఈ పత్రిక వ్రాసింది.

ఢిల్లీలో నెహ్రూ పేరిట కొత్త యూనివర్శిటీ

—కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 7—జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఢిల్లీలో కొత్త యూనివర్శిటీని స్థాపించడానికి నిన్న ఇక్కడ నిర్ణయం జరిగింది.

యూనివర్శిటీని స్థాపించాలన్న కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనను ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన హోం మంత్రిత్వ శాఖ సలహాసంఘం నిన్న ఆమోదించింది. ఈ సంఘం హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షతన నిన్న ఇక్కడ సమావేశమయినది.

సమావేశం ప్రారంభంలో సభ్యులు లేచి నిలబడి స్వర్గీయ ప్రధాని స్మృతికి శ్రద్ధాంజలి అర్పించారు.

"జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ"లో మానవతా శాస్త్రాలను, సైన్స్, టెక్నాలజీలను బోధిస్తారని, విద్య అంటే ప్రగాఢాభిమానం, ఆసక్తి వున్న శ్రీ నెహ్రూకు ఇది తగిన స్మృతిచిహ్నం కాగలదని భావించబడుతున్నది.

వైద్య, వ్యవసాయ, ఇంజనీరింగ్ రంగాలకు సంబంధించిన అంశాలను కూడా ఈ యూనివర్శిటీలో బోధిస్తారు.

యూనివర్శిటీ స్థాపనకు మొదట భూమి కొనుగోలు వ్యయంతో సహా మూడు కోట్ల రూపాయలు కాగలదని అంచనా వేశారు. వచ్చే మూడు నాలుగు సంవత్సరాలలో ఈ మొత్తాన్ని ఖర్చుపెడతారు. మొత్తం ఖర్చు ఎనిమిది లేదా పది కోట్ల రూపాయలు వుంటుంది.

శ్రీ రాజేంద్ర సింగ్ పటమట రాక

విజయవాడ, జులై 7 — ప్లానింగ్ కమిషన్ సంహాదారు శ్రీ రాజేంద్ర సింగ్ ఇక్కడకు సమీపంలో గల పటమట గ్రామంలో మొన్న ఒకటవ తేదీన కూరగాయల పెంపకాన్ని పరిశీలించారు. శ్రీ సింగ్ వెంట వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ డి. విశ్వనాథరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు శ్రీయుతులు సి. హనుమంతరావు, సి. ప్రభాకరశాస్త్రి, జిల్లా వ్యవసాయాధికారి శ్రీ రమాకాంతరెడ్డి తదితరులు కూడా వున్నారు.

కంకిపాడు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వజ్జూరు పూర్ణచంద్రరావు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ చిదంబరంగార్లు శ్రీ సింగ్, బృందానికి స్వాగత మిచ్చి, వివిధరకాల కూరగాయల పెంపకం, అదాయ వ్యయాలను వివరించారు.

శ్రీ పర్వతనేని బ్రహ్మయ్య

స్టేట్ బ్యాంకి డైరెక్టర్‌గా ఎన్నిక

విజయవాడ, జులై 7— 1962-63 లో ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్స్ సంస్థకు అధ్యక్షులుగా పనిచేసిన శ్రీ పర్వతనేని బ్రహ్మయ్య ఇటీవల స్టేట్‌బ్యాంకి ఆఫ్ ఇండియా డైరెక్టర్‌గా ఎన్నికయినారు.

వీరు యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా బోర్డు సభ్యులు. నాన్-వర్కింగ్ జర్నలిస్టుల వేజ్ బోర్డుకు కూడా సభ్యులు.

ఇండియాలో టెలిఫోన్ సౌకర్యాల అభివృద్ధి

అంతర్జాతీయ సంస్థచేత రు. 18.5 కోట్ల ఋణం మంజూరు

పారిస్, జులై 7— ఇండియాలో టెలిఫోన్ సౌకర్యాలను అభివృద్ధి పరచే నిమిత్తం సుమారు 16 కోట్ల రూపాయల ఋణాన్ని మంజూరు చేయడానికి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నిన్న అంగీకరించింది.

ఈ కొత్త ఋణంతో టెలిఫోన్ సౌకర్యాల అభివృద్ధికి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అందజేసిన ఋణం 37.5 కోట్ల రూపాయలు కాగలదు. 1962 లో ఇండియాకు ఈ సంస్థవారు 21 కోట్ల రూపాయలు ఋణంగా యిచ్చారు.

ఇండియా తృతీయ ప్రణాళిక పరిధికి లోబడి అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ ఈఋణాలను మంజూరు చేసినట్టు ప్రకటించారు. 1966 మార్చినాటికి టెలిఫోన్ సంబంధాలకు 175 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల టెలిఫోన్‌ల సంఖ్య ఎనిమిదిలక్షల పదివేలకు పెరుగుతుంది.

అస్సామ్‌లో వరదలు

తగ్గు ముఖం పట్టినట్టు వార్త

గౌహతి, జులై 7 — అస్సామ్‌లో బ్రహ్మపుత్రానది వరదల వల్ల లక్ష్మీపూర్, సిబ్‌సాగర్, నౌగాంగ్ జిల్లాలలో చాలా ప్రాంతాలు జలమయమైనవి. అనేక చోట్ల నది కరకట్టకు గండ్లుపడినవని కూడా ఇక్కడకు సమాచారం చేరింది.

బ్రహ్మపుత్ర, దాని ఉపనదుల నీటిమట్టం, వరదలతో పాటు క్రమేణా తగ్గుముఖం పట్టినట్టు తెలియవచ్చింది. గౌహతి వద్ద బ్రహ్మపుత్ర నీటిమట్టం నిన్న ప్రమాద స్థాయి కంటే ఒక అడుగు తక్కువగా వున్నది.

ఇటీవల సంభవించిన వరదలవల్ల కనీసం అయిదు వేల కుటుంబాలైనా నిరాశ్రయులైనారని సమాచారం చేరింది.

ముతానది వరదల తగ్గుముఖం

పూనా, జులై 7—ముతానది వరదలు తగ్గుముఖం పట్టినందువల్ల పూనా నగరాన్ని ప్రమాదం తప్పిపోయినదని జిల్లా కలెక్టర్ శ్రీ ఎమ్. ఎ. దేశముఖ్ నిన్న ఇక్కడ ప్రతికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

నదీ తీరంలో నివసిస్తున్నవారు అవసరమైతే ఇళ్ళను ఖాళీచేయడానికి సిద్ధంగా వుండవలసిందిగా అధికారులు హెచ్చరించినట్టు కూడా ఆయన తెలియజేశారు.

గోవా భావి భాగ్యోదయం

కాంగ్రెస్ విధానాల వైశిష్ట్యాన్ని ప్రజలు క్రమంగా గుర్తిస్తున్నట్టు శ్రీ డిమెల్లో ప్రకటన

న్యూఢిల్లీ, జులై 7— ఎనిమిది మంది సభ్యులు గల గోవా కాంగ్రెసు కార్యకర్తల ప్రతినిధి వర్గం గోవాలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిని వివరిస్తూ నిన్న ఇక్కడ కాంగ్రెస్ అధ్యక్షునికి ఒక మెమొరాండాన్ని సమర్పించింది.

ఆ తర్వాత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ రుడాల్ఫ్ డిమెల్లో ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ, గోవా భావి భాగ్యోదయం విషయంలో కాంగ్రెస్ విధానాల ఔచిత్యాన్ని ప్రజలు ఇప్పుడిప్పుడేగుర్తిస్తున్నారని చెప్పాడు.

ఓటర్లలో రాజకీయ పరిజ్ఞానం అభివృద్ధి చెందనంత వరకు గోవా రాజకీయ భవిష్యత్తును నిర్ణయించడానికి వీలుపడదని కూడా ప్రజలు భావిస్తున్నారని ఆయన అన్నారు.

గోవా ప్రస్తుత ప్రతిపత్తిని మార్చడానికి కాంగ్రెస్ అధిష్ఠానవర్గం సుముఖంగా లేనట్టు తమ చర్చలలో తెలియవచ్చినదని ఆయన చెప్పారు

శ్రీ డిమెల్లో ప్రభృతులు శ్రీజి.ఎల్. నందా, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ మురార్జీదేశాయ్, శ్రీ జగ్‌జీవన్‌రామ్‌లను కలుసుకొన్నారు.

నేడు ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొని చర్చలు జరుపుతారు.

ఇటీవల గోవాలో సంభవించిన బాంబు పేలుడు సంఘటనలను గురించి శ్రీ డిమెల్లో ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో ఉద్రిక్తతను సృష్టించే ఉద్దేశంతోనే ఈ సంఘటనలు జరిగాయని, అయితే వీటిని ఎవరు నిర్వహించారో తమకు తెలియదని చెప్పారు.

టోక్యో, జులై 7— జపాన్ రాజ్యాంగాన్ని సవరించడానికి ఉద్దేశించిన ప్రతిపాదనలకు వ్యతిరేకంగా రెండువేలమంది అతివాదులు టోక్యో మధ్యభాగంలో మొన్న ప్రదర్శనలు జరిపారు.

ఈ సందర్భంలో "సర్వనృత్యాలు" జైలాయింపు ప్రదర్శనలు జరిపిన ఏడుగురు విద్యార్థులతో సహా తొమ్మిదిమందిని అరెస్టుచేశారు.

జనవాక్యం

జంటనగరాలలో సిటీబస్సు రేట్లు మార్పు

ఆర్.టి.సి. వారు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో సిటీ బస్సులలో ప్రస్తుతం వసూలు చేసే రేట్లను ఒక మాసం విమ్మట దశాంశ నాణెములలోకిమార్చి వసూలు చేయడానికి సంకల్పించారు. ఇందు విషయమై ప్రజల అభిప్రాయం తీసుకోకుండా నిర్ణయించి అమలు పర్చడం ప్రజాస్వామ్యానికి ఒక గొడ్డలిపెట్టు. ఇదే కనుక అమలు జరిగితే క్రమేణా ఇతర పట్టణాల సిటీ రూట్లలో కూడా ఆ విధానం అనుసరించబడగలదు.

ఆర్. టి. సి. వారు తల పెట్టనున్న ఈ విధానం స్వరూపం, పూర్తి వివరాలు ఇంత వరకు ప్రకటించబడలేదు. కాని ఆర్. టి. సి. వారు ఆ స్వరూప, వివరాలు పూర్తిగా ప్రచురించి అందుమీద ప్రజాభిప్రాయం స్వీకరించి ఆ విమ్మటనే అమలుపరచవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇందు విషయంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రభుత్వం పక్షాలంలో తగు దర్యగైకొన విజ్ఞప్తి చేస్తున్నాను.

ముక్తేవి శ్రీరంగాచార్యులు,
ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ బస్సు ప్రయాణీకుల సంఘం,
పెద ముత్తేవి, కృష్ణా జిల్లా.

* * *

సముచిత సూచన

మీరు 24-6-64 నాటి "ఆంధ్ర జ్యోతి"లో "నెహ్రూ స్మృతి చిహ్నాలు" అనే శీర్షిక క్రింద వ్రాసిన సంపాదకీయం చదివాను. ఎంతో సముచితంగా వున్నది. మీ భావ స్వాతంత్ర్యంతో కూడిన నిర్మాణాత్మకమైన, నిశితమైన విమర్శకు నా ధన్యవాదాలు. మీతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

పి. వెంకటేశ్వరరావు,
నరసరావుపేట.

* * *

హరిజన విద్యార్థులకు హాస్టల్‌లో వసతి

కృష్ణాజిల్లాలో ప్రభుత్వానికి చెందిన హరిజన హాస్టల్ విద్యార్థులకు సీట్లు కేటాయించే సమావేశం జులై నెలలో జరుగనున్నది. ఈ సీట్లు కేటాయించే సందర్భంలో గత సంవత్సరం జరిగిన అన్యాయమును ప్రభుత్వమునకు అన్ని దినపత్రికలద్వారా తెలియజేస్తున్నాను ఈ సీట్లు పూర్వ మీ విధంగా కేటాయించి వున్నారు: 1958 లో హైస్కూల్ విద్యార్థులకు 120, కళాశాల విద్యార్థులకు 60. 1962లో కళాశాల విద్యార్థులకు 100, హైస్కూల్ విద్యార్థులకు 90. 1963లో కళాశాల విద్యార్థులకు 145, హైస్కూల్ విద్యార్థులకు 45.

పై విధంగ కేటాయించడం సరికాదు. హెచ్చుసీట్లు హైస్కూల్ విద్యార్థుల కీయవలసినదని అభ్యర్థించియుంటిని. ఇపుడు బందరులోవున్న రాంజీరావు హయ్యర్ సెకండరీ పాఠశాలకు ఏడవ ఫారం విద్యార్థులు హెచ్చుమందికి కావలెను. గనుక ఒకటవ ఫారం నుంచి ఏడవ ఫారం విద్యార్థులకు హెచ్చు సీట్లు కేటాయించవలెనని మనవి చేస్తున్నాను.

కృష్ణా జిల్లా నుంచి, ఇతరజిల్లాల నుంచి వచ్చు విద్యార్థులనుగూడ హాస్టలునందు చేర్చుకొనవలసినదిగా మనవి చేస్తున్నాను. హెచ్చు మార్కులు వచ్చే విద్యార్థుల

"మలావీ అగ్రరాజ్యాల కూటాలలో చేరబోదు"

విచక్షణతోకూడిన అలీన విధానాన్ని అవలంబిస్తామని డాక్టర్ బాండా ప్రకటన

బ్లాన్‌టైర్, జూలై 7—

అగ్రరాజ్య కూటాలలో తాము దేనిలోను చేరబోమని, విచక్షణతోకూడిన అలీన విధానాన్ని అవలంబించగలమని మలావీ ప్రధాని డాక్టర్ హేస్టింగ్స్ బాండా నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

మలావీ స్వాతంత్ర్య దేశంగా అవతరించిన తర్వాత డాక్టర్ బాండా ప్రసంగిస్తూ, తమ దేశం ప్రపంచ శాంతి, న్యాయం కోసం కృషి చేస్తుందని, అవసరమైతే శాంతి సాధన కోసం ప్రపంచంలో పోరాడుతున్న దేశాలతో కలసి తాము కూడా పోరాడగలమని ఆయన అన్నారు.

1891 నుంచి బ్రిటన్‌కు న్యాసాలాండ్‌కు మధ్య సంబంధాలు కలవని ఆయన అన్నారు.

ప్రపంచంలో వివిధ ప్రాంతాలకు చెందిన వందమంది విలేకరులు హాజరైన ఒక పత్రికా గోష్ఠిలో డాక్టర్ బాండా ప్రసంగిస్తూ, "సెంట్రల్ ఆఫ్రికన్ సమాఖ్య" కోసం తాను పోరాడినప్పుడు తనకు శ్వేతజాతీయులపట్ల, ఆసియన్‌లపట్ల ద్వేషభావం కలదని ఆరోపించారని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు;

"నేను ద్వేషించేది ఒక జాతిపై మరొక జాతి ఆధిపత్యం. నాకు యూరోపియన్‌లతోగాని, ఆసియన్‌లతోగాని ఎట్టి తగాదా లేదు".

మధ్య ఆఫ్రికా సమాఖ్య ఏర్పాటుకు బ్రిటన్ నిర్ణయించడానికి దారితీసిన పరిస్థితులను సమీక్షించిన తర్వాత డాక్టర్ బాండా ఇలా అన్నారు: "మలావీ పౌరులుగా, వ్యాపారులుగా రావడానికి యూరోపియన్‌లకు, ఆసియన్‌లకు మేము స్వాగతం చెబుతాము. మలావీ ఇంగ్లండ్‌గాని ఇండియాగాని కాదు. ఇక్కడ ఆఫ్రికన్‌లు అధిక సంఖ్యాకులు. కాబట్టి మేమే ఈ దేశాన్ని పరిపాలిస్తాం,"

రెండు రాజకీయ పక్షాల వ్యవస్థ వాంఛనీయం కాదా? అని ప్రశ్నించగా "ప్రతిపక్షం లేనప్పుడు దాన్ని నేను తయారుచేస్తానని మీరు ఆశించవద్దు" అని డాక్టర్ బాండా బదులు చెప్పారు.

ఎడింబరో ప్రభువు ప్రసంగం

డాక్టర్ హేస్టింగ్స్ బాండాకు రాజ్యాంగ పత్రాలు సమర్పించిన తర్వాత ఎడింబరో ప్రభువు ప్రసంగిస్తూ,స్వాతంత్ర్యం పొందడం వల్ల చిక్కులు ముగిసినట్లు భావించరాదని, మలావీ భవిష్యత్తులో అత్యంత క్లిష్ట పరిస్థితికి ఇది నాంది మాత్రమేనని హెచ్చరించారు.

స్వాతంత్ర్యోత్సవాలలో పాల్గొనడానికి డాక్టర్ బాండా సెంట్రల్ స్టేడియంకు కారులో వస్తున్నప్పుడు అశేష ప్రజానీకం హర్షధ్వానాలు చేశారు.

స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో దేశంలో రెండు రోజులపాటు సెలవు దినంగా ప్రకటించారు.

మలావీకి చైనా గుర్తింపు

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన మలావీని తమ ప్రభుత్వం గుర్తించినట్లు చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ యీ ప్రకటించారు.

శ్రీ మద్ది సుదర్శనం

రిజర్వ్ బ్యాంక్ డైరెక్టర్‌గా నియామకం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, జూలై 7— ప్రముఖ ఆంధ్ర పారిశ్రామికవేత్త శ్రీ మద్ది సుదర్శనం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థానిక, కేంద్ర కమిటీల డైరెక్టర్‌గా నియమింపబడినారు. ఇండస్ట్రియల్ - డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు కూడా ఆయన డైరెక్టర్‌గా నియమింపబడినారు.

శ్రీ సుదర్శనం లోగడ ఎనిమిది సంవత్సరాలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు, ఏడేండ్లపాటు ఆంధ్ర బ్యాంక్‌కు డైరెక్టర్‌గా వున్నారు.

ఆయన ప్రస్తుతం భారత వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడుగాను, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమ మండలుల సమాఖ్య ఉపాధ్యక్షుడుగాను వుంటున్నారు. ఆయన కేంద్ర దేశంలో పలు పరిశ్రమలతోను, సంస్థలతోను సంబంధం వున్నది.

శ్రీ సుదర్శనం బొంబాయిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ల ప్రథమ సమావేశంలో పాల్గొన్నారు. పారిశ్రామికాభివృద్ధికి ఋణాలు మంజూరు విషయంలో ఆంధ్రప్రదేశ్ వంటి వెనుకబడిన రాష్ట్రాలకు ప్రాముఖ్యం ఇవ్వాలని ఆయన సూచించారు. డైరెక్టర్ల బోర్డు ఈ సూచనను పరిశీలించడానికి అంగీకరించినట్లు తెలుస్తుంది.

శ్రీ సుదర్శనం బొంబాయినుంచి గత శరద తేదీన ఇక్కడకు తిరిగి రాగానే ఆయనకు ఘన స్వాగతం ఇవ్వబడినది. ఆయనను పుష్పమాలలతో ముంచివేశారు.

జనసంఘంపై జైన్ కమిటీ అభిప్రాయం

శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ ఖండన

న్యూఢిల్లీ, జూలై 7 — జనసంఘం మతవాద పక్షమన్న ఆరోపణను ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నిన్న ఇక్కడ త్రోసిపుచ్చారు.

దేశంలోని మతవాదశక్తులపై ఎ. పి. జైన్ కమిటీ అందజేసిన నివేదికను గురించి శ్రీ ఉపాధ్యాయ ప్రస్తావిస్తూ, ప్రస్తుతం అతి క్లిష్టంగా వున్న ఆర్థిక పరిస్థితినుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాలుగు సంవత్సరాల తర్వాత ఈ నివేదికను విడుదల చేసినదని చెప్పారు.

మధ్యప్రదేశ్‌లోను, ఉత్తరప్రదేశ్‌లోను మత కలహాలు సంభవించినప్పుడు కమ్యూనిస్టులు, కాంగ్రెస్‌లోని అతివాదులు జనసంఘంపే తప్పని ఆరోపించారని. అయితే జబల్‌పూర్‌లో జరిపిన న్యాయ విచారణ ఫలితాలను వెల్లడించడానికి ప్రభుత్వం భయపడినదని ఆయన అన్నారు.

పొగాకు మహాసభ

ఆహ్వాన సంఘం కార్యదర్శి విజ్ఞప్తి

గుంటూరు, జూలై 7— పొగాకు మహాసభలు గుంటూరు ఏ. సి. కాలేజి. హాలులో తొమ్మిదవ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమగునని, సభలో పాల్గొనే ప్రతినిధులకు అరోజు ఉదయం ఏడు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు కాలేజి గేటు వద్ద టిక్కెట్లు యివ్వబడునని ఆహ్వాన సంఘం కార్యదర్శి శ్రీ బాచిన సుబ్బారావు తెలియజేస్తున్నారు.

పొగాకు పండించే రైతాంగమంతా సకాలంలో వచ్చి, ప్రతినిధులుగా పాల్గొని సభలను జయప్రదం చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.



ఈ నెల 1 వ తేదీతో కొలంబో ప్రణాళిక ప్రారంభమై 14 ఏళ్ళు పూర్తయింది. ఈ ప్రణాళిక క్రింద బొంబాయిలో కెనడా సహకారంతో నిర్మితమైన ఆటమిక్ రియాక్టర్‌ను ఫొటోలో చూడవచ్చు

కామన్వెల్త్ పునరుజ్జీవనం- బ్రిటన్ యత్నం

కామన్‌వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశం నేడు లండన్‌లో ప్రారంభమౌతున్న సందర్భంలో ఈ ప్రత్యేక వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము—ఎడిటర్

రాబ్‌మాన్స్ ఫీల్డ్

కామన్‌వెల్త్ ప్రధాన మంత్రులలో అనుభవజ్ఞుడు, ప్రపంచ రాజకీయవేత్తలలో అగ్రగణ్యుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ లేని కొరత లండన్‌లో జరిగే కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో అనుక్షణం కనిపిస్తూనే ఉంటుంది. అయితే వారి తరువాత ప్రధాన మంత్రి అయిన శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తరపున హాజరుకానున్న భారత ప్రతినిధులకు హృదయపూర్వక స్వాగత మిస్తారు. ఈ సమావేశానికి హాజరయ్యే మరొక కొత్త ప్రధాన మంత్రి సియర్రా లియోన్ ప్రధాని శ్రీ ఆల్బర్ట్ మార్గాయ్, స్వర్గీయ సర్ మిల్టన్ మార్గాయ్‌కి బదులు కొద్ది నెలల కిందటనే సియర్రా లియోన్‌కు ప్రధాన మంత్రి అయినారు.

ఉగాండా ప్రధాన మంత్రి డాక్టర్ మిల్టన్ ఒబోటే, కీన్యా ప్రధాన మంత్రి శ్రీ జోమో కెన్యాటా కూడా కామన్‌వెల్త్ప్రధానమంత్రుల సమావేశంలో మొదటిసారిగా పాల్గొననున్నారు. 1962 సెప్టెంబరులో కామన్‌వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశం తరువాతస్వాతంత్ర్యం లభించిన దేశాలివి.

సమావేశం ప్రారంభమయ్యే నాటికి రెండు రోజులు ముందుగా స్వాతంత్ర్యం లభించింది న్యాసాలెండ్‌కు. కామన్‌వెల్త్‌లో సభ్యత్వం కావాలని మలావి పంపిన దరఖాస్తును లాంఛనంగా సమావేశం ఆమోదించగానేఆదేశం ప్రధానమంత్రి డాక్టర్ హేస్టింగ్స్ బాండా సమావేశంలో పాల్గొంటారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 27 న ఏర్పడిన టాంగనీకా-జాంజిబార్ సమైక్య రిపబ్లిక్ అధ్యక్షుడుగా డాక్టర్ జూలియస్ నైరేరే ఈ సమావేశంలో పాల్గొంటారని అనుకొంటున్నారు.

దక్షిణ రొడీషియా ప్రధాన మంత్రికి వ్యక్తిగతంగా ఆహ్వానం పంపే పద్ధతి ఇంతవరకు ఉండేది. కాని కామన్‌వెల్త్ దేశాల అధినేతలలో సంప్రతించినమీదట ఈ పద్ధతికి ఈ సంవత్సరం స్వస్తి చెప్పినారు.

70 కోట్ల ప్రజల ప్రతినిధులు

కామన్‌వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశం కిందటిసారి జరిగిన తరువాత 1,80,00,000 ల జనాభాగల అరు బ్రిటిష్ అధీన రాజ్యాలకు స్వాతంత్ర్యం లభించినది. అవికూడా కామన్‌వెల్త్‌లో చేరిన పలితంగా కామన్‌వెల్త్ దేశాల జనాభా 73,00,00,000లు అయినది. అటువంటి వాటిలో ఏడవరాజ్యం మలావీకి జులై ఆరవ తేదీన స్వాతంత్ర్యం లభించింది.

1911 నుంచి 1933 వరకు జరిగిన ఇంపీరియల్ సమావేశాలకు ఇప్పుడు జరుగుతున్న కామన్‌వెల్త్ సమావేశాలకు చాలా తేడాలున్నాయి.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలోను ఆ తరువాతకూడా కామన్‌వెల్త్ సంప్రతింపుల ఏర్పాట్లలో చాలా మార్పులు వచ్చి 18 నెలల కొకసారి సమావేశాలు జరిగే పద్ధతి అమలులోనికి వచ్చింది. ఒకరి అభిప్రాయాలను మరొకరు ఇంకు గొంకులూ, సంకోచం లేకుండా తెలుసుకొనడం లక్ష్యం కనుక ప్రైవేట్‌గా సమావేశాలు జరుగుతాయి. బహిరంగంగా జరిగితే సమావేశం లక్ష్యమే దెబ్బతినవచ్చు. ఏ ప్రభుత్వానికి ఆ ప్రభుత్వం తన ప్రత్యేకాభిప్రాయాలను మిగతా వారికి పరదవరచడానికి ఇది చక్కటి పద్ధతి.

ప్రధానులు, అధ్యక్షులు పార్లమెంట్‌లకు బాధ్యత వహించి వ్యవహరించాలి గదా! అయినప్పుడు ఖచ్చితంగా పలానా ఏర్పాటు ప్రకారం సమావేశమై తీరాలంటే కష్టం కనుక ఈ తాత్కాలిక మంతనాల పద్ధతి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్, ఇండియా, పాకిస్తాన్, సింహళం, ఘనా, మలేసియా, నైజీరియా, సైప్రస్, సియర్రాలియోన్, టాంగనీకా - జాంజిబార్, జమైకా, ట్రినిడాడ్ - టొబాగో, ఉగాండా, కీన్యా, మలావి ఈ యేటి సమావేశంలో పాల్గొంటున్నాయి.

ఒక వైపున తమ దేశాలలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నా 1949 లో లండన్‌లో జరిగిన కామన్ వెల్త్ సమావేశానికి ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌ల ప్రధాన మంత్రులు హాజరై నారంటే వీటికి ఎంత ప్రాముఖ్యమున్నదో విశదమవుతుంది.

కామన్‌వెల్త్‌లోని మరొక రాజధానిలో యీ సమావేశాలు జరగరాదనేదేమీ లేదు. కాని నిర్వహణ సౌకర్యం, వ్యక్తిగత సౌకర్యం, దృష్ట్యా ఇంతవరకు లండన్‌లోనే కామన్‌వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశాలు జరుగుతున్నవి. వాస్తవానికి ముఖ్యమైన కామన్‌వెల్త్ సమావేశాలు ఇతర దేశాలలో జరుగుతూనే వున్నవి. ఉదాహరణకు 1950 లో విదేశాంగమంత్రుల సమావేశం కొలంబోలో జరిగింది. కొలంబో ప్రణాళిక ప్రారంభమైనది. 1958 లో మాంట్రియల్‌లో వాణిజ్య, ఆర్థిక సమావేశం జరిగింది. 1962 లో న్యూఢిల్లీలో రెండవ కామన్‌వెల్త్ విద్యా సమావేశం జరిగింది. మూడవ విద్యా సమావేశం ఈ సంవత్సరం అగస్టులోన్యూఢిల్లీలో జరుగనున్నది. ప్రధాన మంత్రుల సమావేశం లండన్‌లోను ప్రత్యేక సమావేశాలు ఇతర దేశాలలోను జరిగే పద్ధతి రూపొందుతున్నట్టు కన్పిస్తుంది.

పరిశీలించే అంశాలు

ఈ సమావేశాలలో చాలా అంశాలపై చర్చ జరుగుతుంది. అయితే ఇంతవరకు జరిగిన సమావేశాల నుంచి అంతర్జాతీయ పరిస్థితిపై చర్చ, ప్రపంచ ఆర్థిక పరిస్థితి — ప్రేక్షించి కామన్‌వెల్త్‌కు సంబంధించినంత వరకు—కొత్తగా ఒక దేశాన్ని కామన్‌వెల్త్‌లో చేర్చుకునే అంశాలపై చర్చ జరిగే పద్ధతి రూపొందుతున్నది.

ఒకే ఒక అంశాన్ని చర్చించడానికి కామన్‌వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశం జరిగిన సందర్భాలు రెండున్నవి. మొదటిది 1949 లో జరిగిన సమావేశం. రిపబ్లిక్ అయిన తరువాత కూడా కామన్‌వెల్త్‌లో ఇండియాకు సభ్యత్వం లభింపజేసే పద్ధతిని అంగీకరించడానికి జరిగిన సమావేశమది.

తమ సంఘానికి చిహ్నంగా, కామన్వెల్తుకు అధినేతగా రాణిని కామన్వెల్తులో సభ్యత్వంగల రాజ్యాలన్నీ అంగీకరించినవి. ఆ సమావేశంలో మరి ఏ అంశాన్ని చర్చించలేదు. భారతదేశం కామన్‌వెల్త్ సభ్యత్వం విషయమై ప్రధానమైన పైన వివరించిన నిర్ణయం జరిగిన తరువాత పాకిస్తాన్, ఘనా, సైప్రస్, నైజీరియా, టాంగనీకా, జాంజిబార్ కూడా కామన్వెల్తుతో సభ్యత్వంగల రిపబ్లిక్‌లైనవి.

యూరప్ కామన్‌మార్కెట్‌లో సభ్యత్వం కోసం బ్రిటన్ పెట్టుకున్న దరఖాస్తును పరిశీలించడానికి 1962 లో కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశం జరిగినది. ఆ సమావేశంలో ఒక్కరోజు మాత్రమే యితర అంశాలను చర్చించారు.

1961 సమావేశం పలానా పనికని ఏర్పాటు చేయకపోయినా రిపబ్లిక్ అయిన తరువాత కూడా కామన్వెల్తులో సభ్యత్వం అట్టిపెట్టుకుంటానని దక్షిణాఫ్రికా పంపిన దరఖాస్తు పరిశీలన జరిగింది ఆ సమావేశంలో, కామన్వెల్తులో ఇకముందు కూడా దక్షిణాఫ్రికా ఉంటే దక్షిణాఫ్రికా జాతి విధానాలను కామన్వెల్తు ఆమోదించినట్టు మిగతా ప్రపంచం భావించే ప్రమాదం ఉన్నదని కామన్వెల్తులో సభ్యత్వం గల చాలా రాజ్యాలు భావించినవి.

కామన్వెల్తులో సభ్యత్వం గల ఒక దేశం అంతరంగిక వ్యవహారాలను చర్చించరాదనే సూత్రాన్ని కామన్వెల్తు ప్రధానమంత్రుల సమావేశం ఎన్నడో ఆమోదించింది. అయితే దక్షిణాఫ్రికా పూర్తి అంగీకారంతో ఆ సమావేశంలో దక్షిణాఫ్రికా జాతి విధానాలను చర్చించారు. కామన్వెల్తులో ఇక మందు కూడా ఉండాలని తన ప్రభుత్వం పెట్టుకున్న దరఖాస్తును ఉపసంహరించుకొంటున్నట్టు సమావేశంలో ప్రకటితమైన అభిప్రాయాల దృష్ట్యా అదే సమావేశంలో దక్షిణాఫ్రికా ప్రధాన మంత్రి ప్రకటించారు.

పలానా పలానా అంశాలపై చర్చ జరగాలనే కార్యక్రమం ఏసమావేశం ప్రారంభంలో ప్రధాన మంత్రులకు అందజెయ్యరు. మొదటిరోజు సమావేశంలో సభ్యులందరి ఆమోదంతో కార్యక్రమం నిర్ణయమవుతుంది.

అవగాహనకు ప్రాముఖ్యం

ఏ అంశం గురించి చర్చ జరిగినా కార్యవిధానం గురించి ఏకగ్రీవతను సాధించడం గాని, అందరూ కలిసి తీసుకోవలసిన చర్యలను రూపొందించడంగాని చర్చల ఉద్దేశం కానేకాదు. కామన్‌వెల్తులోని ఒక దేశం అనుసరించే విధానంవల్ల ఇతర దేశాలలో కలిగే పరిణామాలను కామన్‌వెల్తులో సభ్యత్వంగల ప్రతి ఒక్క దేశానికీ అవగాహన పరచడమే లక్ష్యం. ఏకగ్రీవతకాక ఈ అవగాహనయే కామన్‌వెల్తు సంబంధాలకు ప్రాణం వంటిది.

ఆతిథ్యం ఇస్తున్న దేశం ప్రధాన మంత్రిగా సమావేశానికి సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ అధ్యక్షత వహిస్తారు. చాలా అంతర్జాతీయ సమావేశాలవలె పరతులపై మంతనాలు జరిగే సమావేశం కాదిది - స్నేహితుల సమావేశం. అంటే సమావేశం వివరాలను ప్రతివిధులందరు వ్రాసుకొన వలసిన అవసరం ఉండదు. సంగ్రహ పాఠం అట్టి పెడ్తారు.

ఉమ్మడి ప్రకటన వెలువడే వరకు సమావేశంలో ఏయే అంశాలపై చర్చ జరిగినదీ ఖచ్చితంగా తెలియదు. అయితే ఆధునిక ప్రపంచంలో ఆధునిక కామన్వెల్తుకు కొత్త అర్థం కొత్త జీవితం కల్పించడానికి ఈ సమావేశంలో బ్రిటన్ యత్నిస్తుందని సర్ అలెక్ ఇదివరకే సూచించి ఉన్నారు.

రాష్ట్రంలో కొత్తగా ఆరు చక్కెర ఫ్యాక్టరీలు

సహకార రంగంలో స్థాపనకు సిఫారసు చేసినట్టు శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 7—

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఆరు సహకార పంచదార ఫ్యాక్టరీలను స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసిందని నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

శ్రీ సి. డి. నాయుడు, మరికొందరు సభ్యులు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులు చెబుతూ, రోజుకు వెయ్యి టన్నుల చెరకు అదే శక్తితో హిందూపురంలో ప్రయివేట్ రంగంలో పంచదార ఫ్యాక్టరీని స్థాపించే ప్రతిపాదన కలదని, అక్కడ పదిమైళ్ళ పరిధిలోపల 3,662 ఎకరాలలో చెరకు పండించారని తెలిపారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు ప్రశ్నకు సమాధానమిస్తూ, విశాఖపట్నంలో జింక్ శుద్ధి కర్మాగారాన్ని పబ్లిక్ రంగంలో నెలకొల్పే ప్రతిపాదన ఇండియా ప్రభుత్వ పరిశీలనలో కలదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఈ కర్మాగారాన్ని అదిలో సాలుకు 30 వేల టన్నుల ఉత్పత్తి ప్రమాణంతో ప్రారంభించగలరని, అంతిమ దశలో అది 60 వేల టన్నుల ఉత్పత్తి ప్రమాణాన్ని చేరుకొనగలదని ఆయన వివరించారు.

ఈ సందర్భంలో ఇటీవలనే తాను కేంద్ర ప్రభుత్వంలోని ఉక్కు, గనుల శాఖామంత్రికి ఒక లేఖ వ్రాసినట్టు కూడా ముఖ్యమంత్రి వెల్లడించారు.

(4 వ పేజీ తరువాయి)

వారిని కలుసుకొనవలసివుంది, కాని ఈసారి మాత్రం వారు వచ్చిన 90 నిమిషాల తర్వాత భారతీయ జర్నలిస్టుల సంఘంవారు ఏర్పాటు చేసే సమావేశంలో ప్రపంచ జర్నలిస్టులను కలుసుకొంటారు.

కామన్వెల్త్ ప్రధానుల సభ అజెండా ముఖ్యాంశాలను నిర్ణయించడానికి కామన్వెల్తు దేశాల ఉద్యోగులు పెద్దమంది నిన్న ఇక్కడ సమావేశమైనారు.

శ్రీ రఘునాథ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 7—కామన్వెల్తు అప్పీల్ కోర్టును స్థాపించాలన్న ప్రతిపాదన అనుచితమని, ఆచరణ సాధ్యంకానట్టిదని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్ సింగ్ నిన్న పేర్కొన్నారు.

కామన్వెల్తు దేశాల చట్టాలలోను, సంప్రదాయాలలోను, ఆచారాలలోను ప్రధానమైన భారతమ్యాలు కలవని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

జాతీయ రక్షణ నిధి

దుర్వినియోగ పరచినారన్న ఆరోపణలు నిజంకావని ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 7—

జాతీయ రక్షణ నిధిని, ఒంగోలులోని మలేరియా నిర్మూలన కేంద్రం సామగ్రిని దుర్వినియోగపరచినట్టు వచ్చిన ఆరోపణలపై ప్రజారోగ్యశాఖ అధికారులు దర్యాప్తు జరిపినట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

నేటి అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, పై విధంగా చెప్పారు.

ఈ దర్యాప్తును ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ పర్సనల్ అసిస్టెంట్ జరిపారని ఆయన తెలిపారు.

రక్షణనిధి విషయంలో దుర్వినియోగం జరగలేదని కాని ఒంగోలులోని జాతీయ మలేరియా నిర్మూలన కేంద్రానికి చెందిన ఆరోగ్యశాఖ కార్యాలయం సూపర్‌వైజర్ వెంకటాచారి 21 వేల రూపాయల విలువచేసే డి. డి. టి. ముందుకు ఎకౌంటు చూపలేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

దుర్వినియోగం చేసినట్టు ఆరోపించబడిన వెంకటాచారిని దూరప్రాంతానికి బదిలీ చేయవలసిందిగా ఈ కేసును దర్యాప్తు జరిపిన అధికారి సిఫార్సు చేశారని ఆయన తెలియజేశారు.

దర్యాప్తు నివేదికను సభముందు వుంచాలని శ్రీ టి. నాగిరెడ్డి చేసిన విజ్ఞప్తిని ముఖ్యమంత్రి తిరస్కరించారు.

శ్రీ కె. గోవిందరావు ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, శ్రీకాకుళం జిల్లా కుదువం పంచాయతీకి చెందిన రక్షణ కమిటీ సభ్యులలో ఒకరు రక్షణనిధికి విరాళాలు వసూలు చేసే నిమిత్తం నాటకాన్ని ప్రదర్శించిన సందర్భంలో తన వంతుగా విక్రయించిన టికెట్‌ల సొమ్ముకు ఎకౌంటు చూపించవలసివున్నట్టు దర్యాప్తులో వెల్లడైనదని చెప్పారు.

ఆ సభ్యుడు,బాకీవున్న సొమ్మును చెల్లించాలని కోరగా, ఆయన సొమ్ము చెల్లించినట్టు టెలిగ్రామ్ ద్వారా సమాచారం చేరిందని ఆయన చెప్పారు.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, నాటక ప్రదర్శనానికి టికెట్‌లను విక్రయించడం ద్వారా 5,141 రూపాయలు వసూలు కాగా, 3,700 రూపాయలు ఖర్చు అయినదని నాటక ప్రదర్శనం విషయంలో అవకతవకలు జరిగినట్టు అధికారులు గుర్తించి, ఇందుకు బాధ్యులైన వారు సొమ్మును తిరిగిచెల్లించవలసిందిగా ప్రభుత్వం ఆదేశించినట్టు చెప్పారు.

పై చర్యలు దుర్వినియోగం క్రింద జమకట్టని పక్షంలో ప్రభుత్వం మరే చర్యలు తీసుకుంటున్నదని శ్రీ టి. నాగిరెడ్డి ప్రశ్నించగా, ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, ఇది తాత్కాలికమైన దుర్వినియోగ చర్య అని తాను కూడా అంగీకరిస్తున్నానని. ఈ సంఘటన జరిగి చాలా కాలం కావడం చేతను (గత యేడాది జులై) సొమ్మును తిరిగి చెల్లించడం చేతను తగు చర్యలు తీసుకొనవలసిన అవసరంలేదని తాను భావిస్తున్నానన్నారు.

శ్రీ విశ్వేశ్వరరావు ప్రశ్నకు ఆర్థిక మంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి సమాధానమిస్తూ, హైదరాబాద్‌లోని పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య కార్యకలాపాలను పరిశీలించడానికి ప్రత్యేక సంఘాన్ని నియమించారని, ఈ సంఘం తన నివేదికను నెల రోజులలో అందజేయగలదని భావిస్తున్నామని చెప్పారు.

ఈ సమాఖ్యకు 1959 జూన్ మాసాంతానికి 1,43,536 రూపాయలు నష్టంవచ్చినదని, ఆ తర్వాత మూడు సంవత్సరాలకు సంబంధించిన ఎకౌంట్లు ఆడిట్ చేయబడుతున్నవని మంత్రి పేర్కొన్నారు.

జమ్మూ, జులై 7—జనసంఘం స్థాపకుడు శ్రీ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మృతికి దారితీసిన పరిస్థితులను గురించి ప్రభుత్వం సమగ్రమైన విచారణ జరిపించాలని భారతీయ జనసంఘం అధ్యక్షుడు శ్రీ దేవప్రసాద్ ఘోష్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 1953 జూన్‌లో శ్రీనగర్ సబ్-జైలులో మరణించారు.

పురపాలక సంఘాల ఉపాధ్యక్షుల మండలి

రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేయడానికి గుంటూరు మహాసభలో నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గుంటూరు, జులై 7—

ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘ ఉపాధ్యక్షుల మండలి ఏర్పాటు చేయాలని మొన్న ఇక్కడ జరిగిన మహాసభలో తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని పురపాలక సంఘ ఉపాధ్యక్షుల సమావేశం నాలుగవ తేదీన ఇక్కడ శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు అధ్యక్షతన జరిగింది. అధ్యక్షుల మండలి వలెనే ఉపాధ్యక్షుల మండలికికూడా గుర్తింపు యివ్వాలని, కన్వీయర్స్ అలవెన్స్, టెలిఫోన్ వంటి సౌకర్యాలు వీరికి కూడా కలుగజేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఉపాధ్యక్ష మండలి నియమనిబంధనావళిని రూపొందించడానికి శ్రీ ఎస్. అంకమ్మ కన్వీనర్‌గా మొత్తం తొమ్మిదినుండితో ఒక కమిటీని నియమించారు. ఆకమిటీలో శ్రీయుతులు అక్కల సత్యనారాయణరావు, తాతా దేవకీనందనరావు, పి.వి. సుబ్బారెడ్డి, శిరిపురపు శ్రీరాములు, గవర శ్రీమన్నారాయణ, వి. వెంకటమునిసెట్టి, ఆర్. వి. ఎస్. నారాయణస్వామి, బొండాడ వెంకట్రాజుగుప్తగార్లు సభ్యులు.

పన్నుల వంటి విషయాలకు సంబంధించిన అపీళ్ళ పరిష్కారం విషయంలో మునిసిపల్ కౌన్సిల్ అధికారాలకు దెబ్బతగిలే శాసనంపట్ల ఆందోళన వెలిబుచ్చారు. ప్రస్తుత పద్ధతి మార్చరాదని కోరారు. ఆస్తి పన్నుల విధింపు విషయంలో కూడా ప్రస్తుత శాసనాన్ని కొనసాగించాలని కోరారు.

ముఖ్యమంత్రి స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి, పదితర మంత్రులకు మెమొరాండాలు సమర్పించడానికి ఈ దిగువ వారితో ఒక కమిటీని ఏర్పాటు చేశారు: శ్రీయుతులు పి. వి. సుబ్బారెడ్డి, ఎ. సత్యనారాయణరావు, ఎస్. అంకమ్మనాయుడు, జి. శ్రీమన్నారాయణ, వి. వెంకటమునిసెట్టి.

ఇండియా ప్రాచీన సంస్కృతి

మంగోలియా రాజధానిలో ఫొటో ప్రదర్శనం

న్యూఢిల్లీ, జూలై 7— ఇండియా ప్రాచీన సంస్కృతిని, ఆధునిక విజయాలను వివరించే ఒక ఫొటోగ్రాఫిక్ ప్రదర్శనాన్ని మంగోలియా రాజధాని ఉలన్‌బటోర్‌లో ఏర్పాటుచేశారు.

మంగోలియా కళాకారులసంఘం, ఇండో-మంగోలియన్ సుహృద్భావ సంఘాల అధ్యక్షుడు శ్రీచుడ్డెమ్ ప్రదర్శనానికి ప్రారంభోత్సవంచేస్తూ, ఇటువంటివాటిద్వారా ఉభయ దేశాలమధ్య గల మైత్రి మరింత పెంపొందగలదని అన్నారు.

భారతీయ రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్, మంగోలియా ప్రధాని శ్రీ సెడెంబరీన కూడా మాట్లాడారు.

12 వ వారం

బ్రహ్మాండంగా నడుస్తూన్న

హిందీ చిత్రం

5 వ పేజీ చూడండి

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

సర్కార్స్ పాలిటెక్నిక్, మచిలీపట్నం.2.

అం. ప్ర. గ. టెక్నికల్ పరీక్షలకు సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ శాఖలలో లోయర్, హయ్యర్ గ్రేడ్ కోర్సులను అనుభవశాలురైన ఇంజనీర్లచే గత 8 సం॥ల నుండి నడిపించుచూ రాష్ట్ర మంతటిలో హెచ్చు ఫలితములను, ఫస్టు క

పంజాబ్ ముఖ్యమంత్రి ఆస్తుల వివరాలు

కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్‌కు సమర్పణ

ఇతర మంత్రులు కూడా ఇదే విధానాన్ని అవలంబించాలని శ్రీ రామ్‌కిషన్ సూచన

చండీఘర్, జూలై 7—

తన మంత్రివర్గ సభ్యులందరినీ వారి వారి ఆస్తుల వివరాలను వెల్లడించవలసిందిగా కోరానని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ నే డిక్కడ చెప్పారు.

ముఖ్యమంత్రి పదవిని స్వీకరించే ముందు తన ఆస్తిపాస్తుల వివరాలన్నింటిని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు తెలియజేశానని ఆయన అన్నారు.

పరిపాలనా సంబంధమయిన వ్యవహారాలలో లోక్యం చేసికొనవలదని తన కుటుంబ సభ్యులందరికీ ఆదేశించానని ఆయనచెప్పారు.

పారిశ్రామికవేత్తలలోకాని, వాణిజ్యవేత్తలలో కాని తాను ఎటువంటి సంబంధాలను పెట్టుకోదలచుకొన లేదని అధికార సంబంధమైన పనుల విషయంలో వాడు సక్రమ మార్గాల ద్వారానే తనను కలసుకొనవలసి వుంటుందని ఆయన అన్నారు.

కొత్త మంత్రుల పోర్టిఫోలియోలు

పంజాబ్ కొత్త మంత్రులు ఈ క్రింది పోర్టుఫోలియోలను నిర్వహిస్తారని నేడు ప్రకటించారు.

శ్రీ రామ్‌కిషన్ (ముఖ్యమంత్రి) సాధారణ పరిపాలన, పరిశ్రమలు, రవాణా, ఆహారం, నష్టములు, జైళ్ళు, న్యాయశాఖలు.

శ్రీ దర్బార్‌సింగ్—హోంశాఖ; శ్రీ పటోర్ చంద్ర - విద్యాశాఖ; శ్రీ కపూర్‌సింగ్ ఆర్థిక శాఖ; శ్రీ హరీందర్‌సింగ్ - రెవెన్యూశాఖ; శ్రీ రిజాక్‌రామ్ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ.

పోర్టుఫోలియోల కేటాయింపును గురించి శ్రీరామ్‌కిషన్ మాట్లాడుతూ, ఎవరికి ఏ పోర్టిఫోలియోను అప్పగించాలన్న విషయాన్ని తానే నిర్ణయించానని చెప్పారు.

శ్రీ రామ్‌కిషన్ పంజాబ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినందుకు తన అభినందనలను తెలియజేస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఒక సందేశాన్ని పంపించారు.

శ్రీ రామ్‌కిషన్ తన పాత్రను సమర్థవంతంగా నిర్వహించగలరని తాను ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

అఖిల భారత భారీ గ్రామోద్యోగ కమిషన్ అధ్యక్షులు శ్రీ యు. ఎన్. దేబర్ కూడా ఒక సందేశాన్ని పంపుతూ శ్రీ రామ్‌కిషన్ తన బాధ్యతలను కృతనిశ్చయంతో నిర్వర్తించగలరని ఆశిస్తున్నానన్నారు.

భిలాయ్ ఉక్కు కర్మాగారం విస్తరణ

సోవియెట్ సహాయానికి ఉద్దేశించిన ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, జూలై 6—భిలాయ్ ఉక్కు కర్మాగారంలో అరవ కొలిమిని ఏర్పాటు చేసి ఈ ఫ్యాక్టరీని ఇంకా విస్తృతం చేయడంలో సోవియెట్ రష్యా సహాయం చేయడానికి ఉద్దేశించిన ఒప్పందంపై భారత ప్రభుత్వం, సోవియెట్ రష్యాలు నే డిక్కడ సంతకాలు చేసినవి.

భిలాయ్ ఉక్కు కర్మాగారంలో కొలిమి ఏర్పాటుకు ముఖ్యమైన పరికరాలు, సాంకేతిక సహాయాన్ని రష్యా అందజేస్తుంది.

ఈ పరికరాలలో కొంత భాగం రాంచీలోని భారీ యంత్ర పరికరాల ఫ్యాక్టరీలో తయారు చేస్తారు. దానికి అవసరమైన విడి భాగాలను రష్యా సప్లయి చేస్తుంది.

భూటాన్‌లోని ఎనిమిది గ్రామాలు

టిబెట్‌కు చెందినవని వచ్చిన వార్తలపై దర్యాప్తు

న్యూఢిల్లీ, జూలై 6—భూటాన్ సరిహద్దులోని ఎనిమిది గ్రామాలు టిబెట్‌కు చెందినవని చెబుతూ టిబెట్‌లోను, భూటాన్ ఈశాన్య ప్రాంతంలోను కరపత్రాలు వంచిపెట్టబడుతున్నట్టు పత్రికలలో వచ్చిన వార్తలపై భారత ప్రభుత్వం దర్యాప్తు జరుపుకున్నదని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నే డిక్కడ తెలియ చేశారు.

లోవాంగ్‌కు 40 మైళ్ళదూరంలో వున్న టాషింగ్‌కంగ్ జాంగ్ ప్రాంతంలో ఈ కరపత్రాలు కనబడినట్టు పత్రికలలో వచ్చిన వార్తలలో పేర్కొనబడింది.

ఖంగ్రి, టార్చెంగ్, బెక్‌బార్, జాంగ్ టాంగ్‌టుస్సు జంపి, దిరాపూ.బాకొన్, కిచార్ గ్రామాలు టిబెట్‌కు చెందినవిగా ఈ కరపత్రాలలో పేర్కొనబడింది.

లండన్‌కు ఇందిరా గాంధి, టి. టి. కె.ల పయనం

విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు

న్యూఢిల్లీ, జూలై 6—కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి, సమాచార, ప్రసారశాఖామంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధీలు నేటి రాత్రి యిక్కడ నుంచి బయలుదేరి లండన్ వెళ్ళారు.

వైద్యుల సలహాపై ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తన ప్రయాణాన్ని రద్దు చేసుకున్నందున ఆయన తరపున వారిద్దరు కామన్వెల్తు సమావేశంలో పాల్గొననున్నారు.

పాలం విమానాశ్రయములో వారికి కేంద్ర మంత్రులు, సీనియర్ అధికారులు, పలువురు పార్లమెంటు సభ్యులు వీడ్కోలు చెప్పారు.

ఈ ప్రయాణానికి ముందు నేడు శ్రీ కృష్ణమాచారి, శ్రీమతి ఇందిరా గాంధీలు ప్రధాని శ్రీ శాస్త్రిని కలుసుకున్నారు.

విమానాశ్రయం వద్ద శ్రీ కృష్ణమాచారి పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ శ్రీ శాస్త్రి లండన్ వెళ్ళలేకపోవడం విచారకరమని, ఆయన తరపున తాను వెడుతున్నానని అన్నారు.

ప్రధాని వద్దనుంచి అయూబ్‌ఖాన్‌కు మీరే దైనా లేఖ తీసుకువెడుతున్నారా అని అడగగా తాను చిక్కు లేఖలు పరిచయం నిమిత్తం తీసుకు వెడుతున్నా నన్నారు.

అయితే ఎవరెవరికి లేఖలు తీసుకు వెడుతున్నది వెల్లడించడానికి ఆయననిరాకరించారు.

అయూబ్‌తో మీరు లండన్‌లో చర్చలు జరపగలరా అని ప్రశ్నించగా ప్రధాని లండన్ వెడితే చర్చలు జరినివుండేవారని, కాని తన కార్యక్రమంలో ఈ అంశం లేదని అన్నారు.

మరొక ప్రశ్నకు కృష్ణమాచారి సమాధానమిస్తూ ప్రధాని శ్రీ శాస్త్రి అయూబ్‌ఖాన్‌ను విందుకు ఆహ్వానించారని, అయూబ్ తనను విందుకు ఆహ్వానిస్తే తప్పక వెళ్ళగలనని అన్నారు.

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావోతో చర్చలుజరిపే అంశమేదీ తన కార్యక్రమంలో లేదని, అయితే తాను అందరిని కలుసుకుని వారితో మాట్లాడగలనని అన్నారు.

రక్షణ మంత్రి శ్రీ చవాన్ బ్రిటన్ పర్యటన వాయిదా పడినందున మీరు ఆర్థిక విషయాలపైన, రక్షణ విషయాలపైన చర్చలు సాగిందగలరా అని అడుగగా ఆ విషయాలేవీ యింతవరకు తన కార్యక్రమంలో లేవని కృష్ణమాచారి అన్నారు.

కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో కామన్వెల్తు కోర్టును నెలకొల్పే ప్రతిపాదన ఏదీ ఎజెండాలో లేదని ఆయన అన్నారు.

సత్యం మధ్య అభిప్రాయ భేదాల కారణంగా ఏదో ఒక దశలో కామన్వెల్తు విచ్ఛిన్నం కాగలదా అని ప్రశ్నించగా అలా జరిగే పక్షంలో ప్రధాని తనను అక్కడికి పంపివుండేవారు కాదన్నారు.

కామన్వెల్తుకు శ్రీ నెహ్రూ చాలా బలాన్ని చేకూర్చిపెట్టారని ఈ వ్యవస్థనట్లు ఇప్పటి ప్రధానికి కూడా విశ్వాసం వున్నదని ఆయన తెలిపాడు.

కొన్ని ప్రశ్నలకు శ్రీమతి ఇందిరాగాంధి సమాధానమిస్తూ కామన్వెల్తు విచ్ఛిన్నం కాగలదని తాను భావించడం లేదన్నారు.

తాను బ్రిటన్‌లో వుండగా అక్కడ రేడియో టెలివిజన్‌లో పని చేసే వారిని గురించి పరిశీలించగలనని ఆమె చెప్పారు.

బొంబాయి ఆగమనం

బొంబాయి, జూలై 6—కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం లండన్ వెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి, సమాచార, ప్రసార శాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధీలు నేటి రాత్రి బొంబాయి వచ్చారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి కయిరో ఆగమనం

కయిరో, జూలై 7—కామన్‌వెల్తు ప్రధానుల సమావేశంలో భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ టి.టి. కృష్ణమాచారి నేటి తెల్లవారుఝామున ఇక్కడనుంచివచ్చినప్పుడు అరబ్ రిపబ్లిక్ ఆర్థిక మంత్రిత్వశాఖ ఉప కార్యదర్శి శ్రీ అబ్దుల్ ఘనీ. భారతీయ దౌత్యకార్యాలయోద్యోగి శ్రీ ఎన్. వి. రావు ప్రభృతులు స్వాగతం చెప్పారు.

అక్కడ ఆగిన గంటసేపు శ్రీమతి ఇందిరా గాంధి విమానంలోనే విశ్రాంతి తీసుకొన్నారు. అరబ్ రిపబ్లిక్ సమాచార మంత్రి డాక్టర్ అబ్దుల్ హకీమ్ శ్రీమతి ఇందిరా గాంధికి కొన్ని గ్రంథాలను పంపారు.

మహిళా సంక్షేమశాఖ డైరెక్టర్‌పై ఆరోపణలు

దర్యాప్తును రెండునెలలలో పూర్తిచేస్తామని అసెంబ్లీలో శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 7—

మహిళా సంక్షేమశాఖ డైరెక్టర్ అక్రమ చర్యలపై దర్యాప్తును తీవ్రతరంచేసి, రెండు నెలలలో ముగించగలమని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో హామీ నిచ్చారు.

అంతకు ముందు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి సమాధానమిస్తూ, శ్రీ సంక్షేమ శాఖ డైరెక్టర్‌పై వచ్చిన ఆరోపణలను గురించి ఆర్థిక శాఖ కార్యదర్శి నాయకత్వానగల ఒక సంఘం దర్యాప్తు జరుపుతున్నదని చెప్పాడు.

శ్రీ సంక్షేమ శాఖ డైరెక్టర్‌పై వచ్చిన ఆరోపణ లేమిటని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అడుగగా దర్యాప్తు పురోగతిలో వున్న సమయంలో వాటిని వెల్లడించడం సముచితం కాదని మంత్రిణి అన్నారు.

కాని స్పీకర్ ఒత్తిడి చేయడంతో శ్రీమతి సదాలక్ష్మి మాట్లాడుతూ కుట్టుమిషన్ల కొనుగోలు పంపిణీ విషయంలో డైరెక్టర్ అవకతవకలు చేసినట్టు ఒక ఆరోపణ వచ్చినదని వెల్లడించారు.

శ్రీ విశ్వనాథం అడిగిన అనుబంధ ప్రశ్నలకు శ్రీమతి సదాలక్ష్మి సమాధానమిస్తూ గత ఏడాది ఆగస్టు ఏడవ తేదీన దర్యాప్తు సంఘాన్ని నియమించారని చెప్పారు. దర్యాప్తు ఎప్పటికి ముగియగలదని శ్రీటి. నాగిరెడ్డి ప్రశ్నించగా తాను ఖచ్చితంగా చెప్పలేనని, కాని దర్యాప్తును శీఘ్రగతిని నిర్వహించగలమని ఆమె అన్నారు.

శ్రీ సంక్షేమశాఖ డైరెక్టర్ వేతనాన్ని ఇటీవల కాలంలో హెచ్చించినమాట వాస్తవమేనా అని శ్రీ విశ్వనాథం అడుగగా 600 రూపాయల నుంచి వేయి రూపాయల వరకు గల స్కేలును యిచ్చినట్టు ముఖ్యమంత్రి తెలిపారు.

దర్యాప్తు సమయంలో డైరెక్టర్‌ను ఆ పదవిలోనే వుంచడం ఎంతవరకు సమంజసమని శ్రీయుతులు విశ్వనాథం, నాగిరెడ్డి గార్లు ప్రశ్నించగా ఆమెను ఒక శాఖ నుంచి మరొక శాఖకు బదిలీ చేయడం కష్టమైనదని అని ముఖ్యమంత్రి జవాబిచ్చారు.

అయితే వేతనంతో కూడిన సెలవును తీసికొన వలసిందిగా డైరెక్టరును ఆదేశింప వచ్చును కదా అని శ్రీ నాగిరెడ్డి సూచించగా ఆ సూచనను పరిశీలించడానికి ముఖ్యమంత్రి తన అంగీకారాన్ని తెలిపారు.

శ్రీ సంక్షేమ శాఖ డైరెక్టర్ బిల్లులలో వర్యటించినప్పుడు తన క్రింది ఉద్యోగులను తన కు అనుకూలంగా వ్యవహరించేటట్టు లోబరుచుకొంటున్నారని కాంగ్రెసు సభ్యుడు శ్రీ రామచంద్రారెడ్డి ఫిర్యాదు చేశారు.

శ్రీ వావిలాల పేనిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, శ్రీ సంక్షేమ శాఖ డైరెక్టర్ నేరుగా సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు ఆఫ్‌మాయిషీలో వుంటారని ప్రభుత్వం ఇటీవల చేసిన ఉత్తరువులను అవిద (శ్రీ సంక్షేమశాఖ డైరెక్టరు) ఆమెకు జరినవరీ లేదీ తనకు తెలియదని చెప్పారు.

దర్యాప్తు విషయంలో ఆలస్యం జరుగుతున్నదని శ్రీ పిల్లలమర్రి చెప్పగా రెండు నెలలో పూర్తి అయ్యేటట్టు చూడగలమని ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

స్పీకర్ మందలింపు

దానిపై శ్రీమతి సదాలక్ష్మి మాట్లాడుతూ, దర్యాప్తు పురోగతిలో వున్నందువల్ల ఈ ప్రశ్నను సభవారు ప్రస్తావించకూడదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ఇలాంటి అభిప్రాయాలను ఇకముందు చెప్పకూడ వ్యక్తం చేయవలదని స్పీకర్ ఆమెను మందలించారు.

తాను అనుకొన్నదేదో సరిగా చెప్పలేకపోయానని మంత్రిణి అన్నారు.

సమితుల ఎన్నికలలో అభ్యర్థుల మాయం

పంచాయతీ సమితుల ఎన్నికల సందర్భంలో అభ్యర్థులను మాయం చేస్తున్న విషయం కూడా నేడు అసెంబ్లీలో ప్రస్తావనకు వచ్చింది.

శ్రీ కందుల ఓబులరెడ్డి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి జవాబిస్తూ, పత్తికొండ పంచాయతీ సమితి ఎన్నికల సమయంలో జూన్ 22వ తేదీన ఉదయాన శ్రీ తమ్మారెడ్డిని, మరి యిద్దరిని అపహరించి ఎన్నికలు అయిన తర్వాత మధ్యాహ్నం విడిచిపెట్టారని వచ్చిన ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారని తెలియజేశారు.

శ్రీ తమ్మారెడ్డి అధ్యక్ష పదవికి పోటీ చేయకుండా నిరోధించడానికి ఆయనను అపహరించినట్టు తెలుస్తున్నది.

శ్రీ తమ్మారెడ్డి ప్రభృతులు తీపులో వెడుతుండగా శ్రీ పి. రామకృష్ణారెడ్డి శ్రీ కె. బి నరసప్ప తదితరులు దారిలో అడ్డగించి శ్రీ తమ్మారెడ్డిని ఎవరికి తెలియని చోటికి తీసికొని వెళ్ళినట్టు ఫిర్యాదులో వున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

పోలీసులు శ్రీ రామకృష్ణారెడ్డిని, అతని అనుయాయులను 12 మందిని అరెస్టు చేశారని ఆయన చెప్పారు.

శ్రీ తమ్మారెడ్డి తండ్రి శ్రీ కాంతారెడ్డి చేసిన ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తును ప్రారంభించారని. శ్రీ తమ్మారెడ్డిని ఎమ్మిగనూర్‌లో శ్రీ గాడి లింగన్న గౌడ్ గృహంలో నిర్బంధించారని మరొక ఫిర్యాదు కూడా వచ్చినదని ఆయన తెలిపారు.

ఉన్నత పోలీసు అధికారులు స్వయంగా దర్యాప్తును నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో మిగిలిన ప్రాంతాలలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినట్టు వార్తలు వచ్చాయని, వాటివిషయంలోకూడా ప్రభుత్వం చర్యలనుతీ సికొంటుందా? అని శ్రీ తెన్నేటి అడిగారు.

నిర్దిష్టమైన ఫిర్యాదు లేనిదే ప్రభుత్వం ఎటువంటి చర్యను తీసికొనజాలదని ముఖ్యమంత్రి చెప్పారు.

సమితుల ఎన్నికలను తిరిగి నిర్వహించగలరా? అని శ్రీ వావిలాల అడుగగా, ఎన్నికలను నిలుపుదల చేయడానికి ప్రభుత్వానికి అధికారం వున్నదని, తిరిగి నిర్వహించడానికి అధికారం లేదని ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

ఎలక్షన్ పిటిషన్ ఒక్కటే ప్రస్తుత పరిస్థితులలో సరిఅయిన విధానమని ఆయన చెప్పారు.

విజయవాడ కోపరేటివ్ సెంట్రల్ స్టోర్స్

డైరెక్టర్‌పదవికి శ్రీ గద్దె పూర్ణచంద్రరావు రాజీనామా

విజయవాడ, జూలై 7— డాక్టర్ గద్దె పూర్ణచంద్రరావుగారు విజయవాడ కోపరేటివ్ సెంట్రల్ స్టోర్సు డైరెక్టర్ పదవికి రాజీనామా చేస్తూ సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రార్‌కు ఒక లేఖవ్రాశారు.

ఈ స్టోర్సు డైరెక్టర్లు ఎన్నిక సందర్భంలో వివాదం చెలరేగినట్టు తాను పత్రికలలో చూశానని. ఈ వివాదంలో తాను భాగస్వామిని కారాదన్న దృష్టితో తన పదవికి రాజీనామా చేశానని శ్రీ పూర్ణచంద్రరావు తన లేఖలో పేర్కొన్నారు.

ఖట్మండూ, జూలై 7—నేపాల్ ప్రభుత్వం సలహా సంస్థలలో ఒకటైన రాజ్యసభ అధ్యక్ష పదవి మంచి, సభ్యత్వం నుంచి శ్రీ ఋషికేశ్ షాను నేపాల్ రాజా మహేంద్ర తొలగించారు.

ఈ చర్యకు గల కారణాలను గురించి రాజభవన్ తన ప్రకటనలో వివరించలేదు. కాని తన బాధ్యతలను గౌరవప్రదంగా నిర్వహించినందుకు శ్రీ షాను అభినందించారు.

అమెరికాలో పౌరహక్కుల శాసనం అమలు

ప్రెసిడెంట్ జాన్సన్‌కు భారత రాష్ట్రపతి అభినందనలు

న్యూఢిల్లీ, జూలై 6— అమెరికాలో పౌరహక్కుల బిల్లును శాసనంగా చేసిన సందర్భమున విజయమని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ పేర్కొంటూ, ఈ చరిత్రాత్మకమైన చర్య తీసుకొనడంలో విజయం సాధించినందుకు ప్రెసిడెంట్ జాన్సన్‌ను అమెరికన్ కాంగ్రెసు అమెరికన్ ప్రజలను అభినందించారు.

భారత రాష్ట్రపతి అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్‌కు పంపిన సందేశంలో ఇలా పేర్కొన్నారు:

"అమెరికాలో పౌర హక్కుల బిల్లును శాసనంగా చేసిన సందర్భంలో, ఈ చరిత్రాత్మకమైన చర్య తీసుకొనడంలో విజయం సాధించినందుకు మీకు, అమెరికన్ కాంగ్రెసుకు, అమెరికన్ ప్రజలకు నాహృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను.

"జాతి, మత, వర్ణ విభేదం లేకుండా పౌరులందరికీ సమాన హక్కులు కల్పించాలన్న అమెరికన్ ప్రజల కృతనిశ్చయాన్ని ఇది వ్యక్తం చేస్తున్నది. ఈ చరిత్రాత్మక సంఘటన సందర్భంలో అమెరికన్ ప్రజల సంతోషంలో భారతీయులు కూడా పాలు పంచుకొంటున్నారు."

ముతానది నీటిమట్టం తగ్గుదల

పూనా నగరానికి వరద ప్రమాదం తప్పినట్టువార్త

పూనా, జూలై 6—పూనా పట్టణం ప్రక్కనుంచి ప్రవహిస్తున్న ముతానది నీటిమట్టం గత పది రోజుల నుంచి నెమ్మదిగా పెరుగుతున్నా, నేటి ఉదయానికి నది నీటిమట్టం అధికారులకు గట్లమీద నివసిస్తున్న ప్రజలకు ఆందోళన కలిగించే స్థాయికి చేరుకున్నది.

అయితే మధ్యాహ్నం 1.30 గంటలకు నీటిమట్టం తగ్గడం ప్రారంభించింది.

నగరానికి వరద ప్రమాదం తప్పినదని, ఖడక్‌వస్లా వద్ద ముతానదిపై ఆనకట్ట భద్రంగా వున్నదని అధికారులు లౌడ్‌స్పీకర్లు ద్వారా ప్రకటనలు చేశారు.

సోవియెట్ యూనియన్, ఇండియాల మధ్య వాణిజ్యం పెరుగుదల

న్యూఢిల్లీ, జూలై 6—

సోవియెట్ రష్యా, ఇండియాల మధ్య వాణిజ్యం గత ఏడాది మొదటి నాలుగు నెలలతో పోల్చితే ఈ సంవత్సరం మొదటి నాలుగు మాసాలలో రెట్టింపు అయినట్టు ఇక్కడ తెలియవచ్చింది.

1963 సంవత్సరం మొదటి నాలుగు నెలలలో ఇండియా, నుంచి సోవియెట్ యూనియన్‌కు 11.1 కోటి రూపాయల మేరకు ఎగుమతులు జరుగగా, 1964 సంవత్సరం మొదటి నాలుగు మాసాలలోను ఈ ఎగుమతులు 23 కోట్ల రూపాయల మేరకు పెరిగినవి.

రష్యా, భారతదేశాల మధ్య 1964 జనవరి నుంచి అమలులోకి వచ్చిన అయిదేళ్ళ కొత్త ఒప్పందాన్ని అనుసరించి 1964లో ఇండియా నుంచి 35 కోట్ల రూపాయల విలువగల వస్తువులను రష్యాకు ఎగుమతి చేయాలని తలపెట్టబడింది.

1963 వ సంవత్సరంలో ఇండియా నుంచి 50 కోట్ల రూపాయలు మేరకు వస్తువులు రష్యాకు ఎగుమతిచేయ బడ్డాయి. ఉభయ దేశాల మధ్య వాణిజ్యం విశేషంగా పెరిగినట్టు ఇవి సూచిస్తున్నది.

ఈ ఏడాది మొదటి నాలుగు నెలలలోను సోవియెట్ రష్యానుంచి 23 కోట్ల రూపాయల మేరకు వస్తువులు ఇండియాకు దిగుమతి అయినవి.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, జూలై 7—

ఓపెనింగ్	31.25
క్లోజింగ్	

కామన్వెల్త్ ప్రధానుల సభలో దక్షిణ రొడీషియా సమస్య

ప్రధాన చర్చనీయాంశం కావాలని ఆఫ్రికన్ రాజ్యాలు ఒత్తిడి చేయనున్నవట

లండన్, జూలై 7—

కామన్వెల్త్ ప్రధానుల సభలో పాల్గొనడానికి వచ్చిన ఆఫ్రికన్ దేశాల విదేశాంగ మంత్రులు నిన్న ఇక్కడ సమావేశమై దక్షిణ రొడీషియా, తదితర కామన్వెల్త్ సమస్యలపై అనుసరించవలసిన విధానాలనుగురించి చర్చించారు.

దక్షిణ రొడీషియాలో ఆఫ్రికన్‌లకు అధిక ప్రాతినిధ్యం గల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బ్రిటన్‌ను కోరుతున్న సమయంలో ఈ సమావేశం జరుగుతున్నది.

కామన్వెల్తు ప్రధానుల సమావేశం తొలి దొలుతనే మధ్య ఆఫ్రికా సమస్య చర్చపై జరగాలని ఆఫ్రికన్ రాజ్యాలు వత్తిడిచేసే సూచనలు కానవస్తున్నవి.

ఈ సమావేశం చివరి రోజు వరకు దక్షిణ రొడీషియాపై చర్చ జరగకుండా చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం యత్నిస్తున్నట్టు తెలుస్తున్నది.

కామన్‌వెల్తులోని సంపన్న, పేద దేశాల మధ్య తారతమ్యాన్ని తగ్గించడానికి ఉద్దేశించిన బ్రిటిష్ ప్రధాని సర్ హ్యూమ్ రీర్డ్ కాలికి ఆర్థిక ప్రతిపాదనలపై చర్చ దక్షిణరొడీషియా సమస్య వల్ల అంతరాయం కలగకుండా మాడాలని బ్రిటన్ అభిప్రాయపడుతున్నది.

దక్షిణ రొడీషియాలో పరోక్ష ఓటింగ్ ప్రాతిపదికపై స్వతంత్ర ప్రభుత్వం ఏర్పడే విధంగా బ్రిటన్ తగు చర్యలు తీసికోవాలని బ్రిటిష్ ప్రభుత్వాన్ని మనా కోరింది.

ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా లండన్ ఆగమనం

కామన్వెల్తు శిఖరాగ్రసభలో పాల్గొనడానికి మనా ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా నిన్న ఇక్కడకు వచ్చారు. ఆయనకు లండన్ విమానాశ్రయంలో వందలాది ఘనా పౌరులు స్వాగతం చెప్పారు.

దక్షిణ రొడీషియాలో ఆఫ్రికన్‌లకు విశేష ప్రాధాన్యం వుండే ప్రభుత్వం ఏర్పడాలని ఆఫ్రికన్ నాయకులు సమైక్యంగా కోరగలరని ఇక్కడ అనుకొంటున్నారు.

లండన్ విమానాశ్రయంలో తన రాకకోసం నిరీక్షిస్తున్న విలేకరులకు ఎట్టి ప్రకటన చేయకుండానే ఎన్‌క్రుమా లండన్ వెళ్లారు.

దక్షిణ రొడీషియా ప్రధాని స్మిత్ కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి హాజరు కావడంలేదు. నియాలాలియోస్ ప్రధాని ఆల్బర్ట్‌మార్గెట్ లండన్ వచ్చిన వెంటనే పత్రికల వారితో ఇలా అన్నారు:

"దక్షిణ రొడీషియా, దక్షిణాఫ్రికా సమస్యలపై మేము చాలా చేయవలసివుంది. కేవలం మాటలవల్ల ప్రయోజనంలేదు".

దక్షిణ రొడీషియా సమస్యపై భిన్నాభిప్రాయాలు

కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో దక్షిణ రొడీషియా క్లిష్ట సమస్య కాగలదా అన్న విషయమై అయిదుగురు కామన్వెల్తు నాయకులు విన్న భిన్నాభిప్రాయాలను వెలిబుచ్చారు.

బ్రిటిష్ గ్రాండ్ కాన్టింగ్ కార్పొరేషన్ ప్రతినిధి ఇంటర్వ్యూ చేయగా ఆ నాయకులు ఈ క్రింది అభిప్రాయాలు వెలిబుచ్చారు:

"బ్రిటిష్ ప్రధాని డ్యూన్: "దక్షిణ రొడీషియా ఒక సమస్యే. కాని దాన్ని గురించి ఎప్పుడు చర్చించాలన్నదే ప్రశ్న." ట్రినిడాడ్, టొబాగో ప్రధాని డాక్టర్ ఎరిక్ విలియమ్స్: "బ్రిటిష్‌గయానాకంటె దక్షిణరొడీషియా క్లిష్ట సమస్య కాదు." పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్: "ఆ సమస్యకు పరిష్కారం కనుగొనడం అసాధ్యమేమీకాదు. అయితే ప్రస్తుతం అది బ్రిటిష్ ప్రభుత్వానికి తలనొప్పిగావుంది."

న్యూజిలాండ్ ప్రధాని కీత్‌హాలోయేక్: "అది క్లిష్ట సమస్య అని నేను అనుకోవడం లేదు. ఈ సమావేశంలో దక్షిణరొడీషియాపై సుదీర్ఘమైన చర్చ జరగవలసిన అవసరం లేదు."

కీన్యా ప్రధాని జోమో కెన్యాటా: "అది నిర్లక్ష్యం చేయవలసిన సమస్యకాదు. అది ప్రధానమైన సమస్య. దానిపై చర్చజరగాలి".

బ్రిటన్‌లో ప్రదర్శించిన ఈ టెలివిజన్‌లో అయిదుగురు నాయకులు స్నేహపూర్వక వాతావరణంలో ఆసీనులైనట్టు కనిపించారు.

భారతదేశం తరపున శోభనౌతున్న ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, రేడియో, సమాచారశాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి భారత కాలమానం ప్రకారం నేటి సాయంత్రం 3.20 గంటలకు ఇక్కడకు వస్తారు.

బ్రిటిష్ సంప్రదాయప్రకారం వారు లండన్ విమానాశ్రయంలో దిగిన వెంటనే పత్రికల

(మిగతా 3 వ పేజీలో)

కమ్యూనిస్టు పార్టీలో సిద్ధాంత విభేదాలు

తెనాలి సభలో చర్చించగలరట

విజయవాడ, జూలై 6 —రేపు తెనాలిలో ప్రారంభం కానున్న అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ సమావేశంలో సిద్ధాంత విభేదాలకు సంబంధించిన రెండు పత్రాలను గురించి, రెండు ముసాయిదా కార్యక్రమాలను గురించి చర్చిస్తుందని అతివాద వర్గం ప్రతినిధి ఒకరు చెప్పారు.

పార్టీ భావివ్యవస్థకు స్థూలంగా మరమ్మతులు ఈ సమావేశం రూపొందిస్తుందని, త్వరలో జరుగనున్న పార్టీ మహాసభలో ఈశ్వరత్వం వివరంగా చర్చించబడి, ఆమోదింపబడగలదనికూడా ఆయన తెలిపారు.

సిద్ధాంత విభేదాలపై రెండు ముసాయిదా పత్రాలు ఇంకా లక్ష్యం కాకపోయినా, రెండు ముసాయిదా కార్యక్రమాల నకళ్ళు ఈ పరిశీలన ప్రతినిధులకు అందజేయబడినట్టు ఆయన చెప్పారు.

వీటిలో ఒక కార్యక్రమాన్ని జాతీయ సమితిచే బహిష్కరింపబడిన 32 మంది సభ్యులతో సహా 50 మంది ప్రముఖ అతివాద నాయకులు రూపొందించారు.

రెండవ కార్యక్రమాన్ని శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ రూపొందించారు.

శ్రీ భూపేష్‌గుప్తాతో నంబూద్రిపాద్ చర్చలు

న్యూఢిల్లీ, జూలై 6 —అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ నేడు పార్టీలో సమైక్య సాధనకు యత్నిస్తున్న సెక్రటేరియట్ సభ్యుడు శ్రీ భూపేష్ గుప్తాతో చర్చలు జరిపాడు.

అతివాద నాయకులు శ్రీ జ్యోతి బాసు, ప్రమోదదాస్ గుప్తా, శ్రీ హరికిషన్ సింగ్ సూర్జిత్‌లతో గతవారం సెక్రటేరియట్ జరిపిన చర్చల సారాంశాన్ని గురించి శ్రీ నంబూద్రిపాద్ శ్రీ గుప్తా వివరించినట్టు తెలుస్తున్నది.

ఈ చర్చలు "ఫలించలేదని" శ్రీ గుప్తా పేర్కొన్నారు.

పార్టీలో సమైక్యం సాధించడానికి జరిగే ప్రయత్నంగాలాధికారవర్గం, అతివాదులమధ్య చర్చలు జరగడం ఇది మూడవ పర్యాయం.

అతివాదులు తెనాలిలో జరవుతున్న సమావేశంలో పోటీ పార్టీ స్థాపన జరుగగలదా? అని నేడు విలేకరులు ప్రశ్నించినపుడు ఏ విషయమైనా చెప్పడానికి శ్రీ నంబూద్రిపాద్ వ్యతిరేకించారు.

శ్రీ నంబూద్రిపాద్ నేటి రాత్రి తెనాలి బయలుదేరి వెళుతున్న

విజయపురిలో సారస్వత సభ

వాల్మీకి రామాయణంపై ప్రసంగం

విజయపురి, జూలై 7—నాగార్జున సారస్వత సాంస్కృతిక సమితిఆధ్వర్యాన స్థానిక హైస్కూలు ఆవరణలో శ్రీ కె. రామబ్రహ్మం (సూపరింటెండింగు ఇంజనీరు) అధ్యక్షతన సభ జరిగింది. సమితి అధ్యక్షులు శ్రీ చివుకుల వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు.

ప్రముఖకవి, విమర్శకుడు శ్రీ మోదర్ల రామకృష్ణయ్య "వాల్మీకి రామాయణం రామునిపాత్ర పరిశీలన" అనే విషయంపై ఉపన్యసించారు. వాల్మీకి రామాయణం-మహోత్కృష్టమైన కావ్యమని, భారత ఆధ్యాత్మిక ఔన్నత్యానికి ప్రతిబింబమని రామాయణ పఠనం జీవితానికి పరిపూర్ణత చేకూరుస్తుందని ఆయనఅన్నారు. అనంతమైన భక్తిభావంతో తాదాత్మ్యం చెంది వ్రాసిన కావ్యం రామాయణమని శ్రీ రామకృష్ణయ్య వివరించారు.

స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ ఆత్మశాంతికి సభ్యులు రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

శ్రీమతి లలిత, శ్రీమతి ఇందిరాదేవి, శ్రీ కె. యస్. యన్. మూర్తి లలిత సంగీతం వినిపించారు. సమితి కార్యదర్శి శ్రీ ఎస్. జె. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

గుడివాడ పంచాయతీ సమితి ఉపాధ్యక్షునికి సన్మానం

గుడివాడ, జూలై 7 — కృష్ణాజిల్లా గుడివాడ పంచాయతీ సమితికి ఉపాధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ వర్వరనేని వెంకటబ్రహ్మారావుకు స్థానిక లయన్స్ క్లబ్‌వారు సన్మానం చేశారు.

కవిరాజ చికిత్సాలయం భవనంపై జరిగిన ఈ సభకు క్లబ్ అధ్యక్షులు డాక్టర్ త్రిపురనేని వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ ఏర్నేని వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సభ్యులయిన శ్రీ బమ్మారావు సమితి ఉపాధ్యక్షులుగా ఎన్నికయినందుకు తామెంతో గర్వస్తున్నామని, తమ క్లబ్ ఆశయ మయిన మానవ సేవచేయడానికి ఇది మరొక అవకాశమని అన్నారు.

ప్రారంభంలో శ్రీ కాకాని నరసింహారావు ప్రార్థన చేశారు. సమితి అధ్యక్ష ఉపాధ్యక్షుల సేవలను ప్రస్తుతిస్తూ శ్రీయుతులు రెడ్డి పై విధంగా సమాధానమిచ్చారు. ఆంధ్ర చేనేత సహకారసంఘం అధ్యక్షుడు శ్రీ అర్. జగన్నాథరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ అర్. జగన్నాథరావు మాట్లాడుతూ, "బ్లీడింగ్ మద్రాస్" రకం ఉత్పత్తి విషయంలో కొన్ని ప్రాథమిక సహకార సంఘాలు రాష్ట్ర సంఘంతో కంట్రాక్టుచేసుకొని, వాటిని పూర్తి చేయడంలో విఫలమయినందున, రాష్ట్ర సంఘానికి విపరీతమయిన నష్టం వాటిల్లిందని చెప్పారు. ఆ రకం బట్టను అవసరమయిన మేరకు ఉత్పత్తి చేసి ఆగస్టు 15వ తేదీకి నెల్లూరులోని కేంద్రానికి అప్పగించే విషయమై హామీ ఇవ్వవలసిందిగా ఆయన ప్రాథమిక సహకార సంఘాలను కోరారు.

శ్రీ టి. రామకృష్ణయ్య మాట్లాడుతూ, "బ్లీడింగ్ మద్రాసు" రకం బట్టను అమెరికాలో వేసవి కాలం ఉపయోగిస్తారని చెప్పారు. నెల్లూరులో గల "బ్లీడింగ్ మద్రాసు" సెంటర్ అనే దాని పేరును "ఎగుమతి రకాల ఉత్పత్తి కేంద్రం"గా మార్చవలసిందిగా ఆయన సూచించారు. ఇతర రకాలు కూడా ఎగుమతి చేయడానికి కల అవకాశాలను పరిశీలించవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని అర్థించారు.

"బ్లీడింగ్ మద్రాస్" రకం ఉత్పత్తి చేయడానికి ఆంధ్ర చేనేత సహకార సంఘం నుంచి కంట్రాక్టులు తీసుకోడానికి మహాసభలో తీర్మానించారు. వాటిని ఆగస్టు 15 వ తేదీలోగా పూర్తిచేయడానికి, అలా జరగని పక్షంలో ప్రతికి అయిదు రూపాయల వంతున జరిమానా చెల్లించడానికి అంగీకరించారు.

చేనేత పరిశ్రమకు చేనేత నిర్వాయక సంఘాన్ని నియమించవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించారు. పెట్టుబడి వాటాలు తిరిగి చెల్లింపును నాలుగేండ్లనుంచి పదేండ్లకు విస్తరింప చేయవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థిస్తూ మహాసభలో తీర్మానించారు.

చేనేత పరిశ్రమ సహకార రంగంలో మరమగ్గాలు ప్రవేశపెట్టడం గురించి సృజనాత్మకమయిన చర్చ జరిగింది. శ్రీయుతులు అర్. జగన్నాథరావు, టి. రామకృష్ణయ్య, టి. గోపాలకృష్ణయ్య, బి. వెంకటరమణయ్య, గురుబ్రహ్మం, సి. హెచ్. వరదయ్య ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు. మరమగ్గాలపై "అశోక మెహతా కమిటీ" నివేదిక అందే వరకు ఈ చర్చ వాయిదా వేయడానికి తీర్మానించారు.

ఆంధ్ర చేనేత సహకార సంఘం డైరెక్టర్ శ్రీ బి. రంగయ్య, మద్రాసు హ్యాండ్‌లూమ్ హౌస్ మేనేజర్ శ్రీ రాధాకృష్ణమీనన్, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలోని అప్పర్ సర్కిల్స్‌కు చెందిన సహకార శాఖ డివ్యూటీ రిజిస్ట్రార్లు, మొదలయినవారు మహాసభలో పాల్గొన్నారు.

శ్రీ టి. గోపాలకృష్ణయ్య వందన సమర్పణ చేశారు.

అఖిలభారత ప్రెస్ ఉద్యోగులు మహాసభ జులై 26, 27 తేదీలలో పూనాలో జరుగుతుంది.



రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావును ఇటీవల హైదరాబాద్‌లో వివిధ సంస్థలు, అకాడమీల తరఫున సన్మానించినప్పటి ఫొటో. మంత్రికి సన్మానపత్రం అందజేస్తున్నవారు శ్రీ దేవులపల్లి రామానుజరావు

అమెరికా మార్కెట్‌కు చేనేత బట్టల ఎగుమతి

సరాసరి పంపడానికి కృషిచేస్తున్నట్టు నెల్లూరు సభలో శ్రీ జోసెఫ్‌రెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నెల్లూరు, జులై 7—

ఆంధ్ర చేనేత సహకార సంఘం అమెరికా మార్కెట్‌కు సరాసరి బట్టలు పంపడానికిగల అవకాశాలను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రాష్ట్ర హ్యాండ్‌లూమ్స్ డైరెక్టర్ శ్రీ సి. జోసెఫ్‌రెడ్డి ఇక్కడ పేర్కొన్నారు.

నెల్లూరు, చిత్తూరు జిల్లాల చేనేత సహకార సంఘాల సంయుక్త సమావేశంలో శ్రీ జోసెఫ్‌రెడ్డి మొన్న సాయంత్రం ప్రసంగిస్తూ "మద్రాస్ బ్లీడింగ్ బట్టలు ప్రస్తుత ఎగుమతి కంట్రాక్టు 22,500 గజాలకు వున్నదన్నారు. అమెరికాలో ఆ రకం బట్టకు గలగిరాకీనిబట్టి అర్డర్లు వుంటాయని ఆయన చెప్పారు. "మద్రాస్ బ్లీడింగ్" రకం బట్టలు ఎంతకాలం ఉత్పత్తిచేయాలని కొందరు సభ్యులు ప్రశ్నించినమీదట శ్రీ జోసెఫ్ ధ్యక్షుల సేవలను ప్రస్తుతిస్తూ శ్రీయుతులు రెడ్డి పై విధంగా సమాధానమిచ్చారు. ఆంధ్ర చేనేత సహకారసంఘం అధ్యక్షుడు శ్రీ అర్. జగన్నాథరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తులో కాంగ్రెసుకు మెజారిటీ

కొత్త ఛైర్మన్ విషయమై ఊహాగానాలు

ఏలూరు, జులై 7— పశ్చిమ గోదావరి జిల్లాలో పంచాయతీ సమితుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 16 సమితులలో 8 సమితులకు హైకోర్టు స్టే ఉత్తర్వుమూలంగా ఎన్నికలు జరగలేదు,తతిమ్మా పద మూడు స్థానాలు కాంగ్రెసుకే లభించాయి.

జిల్లాలో శాసనసభ్యులు 16 మంది. వీరిలో ఐదుగురు కమ్యూనిస్టులు, ఒకరు ఇండిపెండెంటు. శాసనమండలి సభ్యులు అయిదుగురు. వీరు అయిదుగురూ కాంగ్రెసువారే.

పార్లమెంటు సభ్యులు ఇద్దరిలో ఒకరు కమ్యూనిస్టు, ఒకరు కాంగ్రెసు.

వీరుగాక జిల్లాకలెక్టరును, మరి ఆరుగురు సభ్యులను కో-ఆప్టు చేసుకొంటారు. జిల్లా పరిషత్ మొత్తం సభ్యుల సంఖ్య 44.

జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నిక విషయమై పలువురు పలురకాలుగా చెప్పుకొంటున్నారు. అధ్యక్ష స్థానానికి పోటీని గురించి ఊహాగానాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఇప్పటి చైర్మన్ శ్రీ అల్లూరి బాసిరెడ్డి గారి సోదరుడు శ్రీ సర్వరాయుడు, శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడుగార్లపేర్లు వినవస్తున్నాయి.

జిల్లా పరిషత్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారిటీ వున్నప్పటికీ, జిల్లా కాంగ్రెస్ రాజకీయాలలో రెండు వర్గాలున్నవి. ఒక వర్గానికి శ్రీ అల్లూరి బాసిరెడ్డి, రెండవ వర్గానికి శ్రీ చింతలపాటి వర్మప్రసాదమూర్తిరాజు నాయకులు. ఈ రెండు వర్గాలవారు తమతమ అభ్యర్థులను పోటీకి నిలబెట్టడానికి తీవ్రంగా సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తున్నది.

ఏది ఏమైనా అధ్యక్షులు ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలని కాంగ్రెస్ నాయకులు కృషి చేస్తున్నారు.

కేంద్ర ఉక్కు, గనులమంత్రి శ్రీ సంజీవ రెడ్డి హైదరాబాదు వచ్చినప్పుడు, ఇక్కడి రెండు గ్రూపుల కాంగ్రెస్ పెద్దలు హైదరాబాద్‌లో ఈ విషయమై ఆయనతో సమాలోచనలు జరిపినట్టు, కాని శ్రీ సంజీవ రెడ్డి ఈ విషయం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డికే వదలినట్టు తెలుస్తున్నది.

నెల్లూరులో వన మహోత్సవం

నెల్లూరు, జులై 7 — అయిదవ వన మహోత్సవ సప్తాహం గత రెండవ తేదీన ఇక్కడ లాంఛనంగా జరిపారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ ఉత్సవానికి కలెక్టర్ శ్రీ శ్రావణ కుమార్ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీయుతులు ఎస్. చంద్రశేఖర్ రెడ్డి (జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు) అనం సంజీవ రెడ్డి (ఎం. ఎల్. ఎ) వి. గోపాలకృష్ణయ్య చింద్ర (వెంకటగిరి సమితి అధ్యక్షులు) ఎం. రామ రెడ్డి (పొదిలి పంచాయతీ సమితి అధ్యక్షులు), పలువురు అధికారులు మొక్కలను నాటారు.

జంగంపల్లిలో అగ్ని ప్రమాదం

60 ఇండ్లు పరశురామప్రీతి

నెల్లూరు, జులై 7-ఆత్మకూరు తాలూకా జంగంపల్లి గ్రామంలో గత శనివారంనాడు సంభవించిన అగ్ని ప్రమాదంలో 60 ఇండ్లు పరశురామప్రీతి అయినట్లు, ఏడు గడ్డివాములు, నాలుగువేల రూపాయల విలువకల ధాన్యం దగ్ధమయినట్లు ఇక్కడకు అందిన అధికార సమాచారం ద్వారా తెలుస్తున్నది.

మూడు పశువులు, కొన్ని కోళ్ళు కూడా మృతి చెందాయి. ఒక వ్యక్తికి కాలులకు గురికాగా ఆత్మకూరు ఆసుపత్రిలో చేర్చారు.

తెనాలిలో తొమ్మిది పూరిండ్లు దగ్ధం

తెనాలి, జులై 7—తెనాలి పాతటౌన్‌లో గత మూడవ తేదీ సాయంత్రం అగ్ని ప్రమాదం సంభవించగా తొమ్మిది తాటాకు ఇండ్లు దగ్ధమయినవి. 17 వందల రూపాయల కరెన్సీ నోట్లతో సహా ఇండ్లలోని సామగ్రి దగ్ధంకావడమైంది. నష్టం పదివేల రూపాయలు వుంటుందని అంచనా.

శ్రీ చెరుకువాడ మృతి జీవితభీమా సంస్థకు తీరనిలోటు

విజయవాడ డివిజన్ ఏజెంట్స్ అసోసియేషన్ జోహార్లు

విజయవాడ, జులై 7— స్వర్గీయ చెరుకువాడ వెంకట నరసింహం పంతులుగారు జీవిత భీమా వృత్తిలో కాకలు తీరిన వారని, దనిపోయే వరకు ఆ వృత్తినే అంటి పెట్టుకొని వున్నారని ఈ సంస్థ ద్వారా దేశానికి ఎనలేని సేవచేస్తూ, జీవిత భీమా వృత్తికే ఎంతో ప్రతిష్ఠ చేకూర్చిపెట్టారని జీవిత భీమా సంస్థ విజయవాడ డివిజన్ ఏజెంట్స్ అసోసియేషన్‌వారు శ్రద్ధాంజలి సమర్పించారు.

పంతులుగారి అస్తమయం ఆంధ్రదేశానికి విశేషించిజీవితభీమా సంస్థకు దీరనిలోటని సంతాపతీర్మానంలో వివరించారు. శ్రీ చెరుకువాడ నరసింహం కుటుంబానికి భీమాసంస్థ ఏజెంట్లు తరఫున సంతాప, సానుభూతులను వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద పత్రికల సంపాదకుల సంఘం

విజయవాడ, జులై 7— ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద పత్రికల సంపాదకుల సమావేశం "శ్రీ ధన్వంతరి" పత్రిక సంపాదకులు శ్రీ వేటూరి శంకరశాస్త్రి అధ్యక్షతను ఆయుర్వేద పత్రిక కార్యాలయంలో జరిగింది.

"ఆయుర్వేద" పత్రికా సంపాదకులు శ్రీ కంభంమెట్టు విష్ణువర్ధనరావు, "కవిరాజ" పత్రికా సంపాదకులు కవిరాజమోహన్, "ఇండియన్ మెడిసిన్" పత్రికా సంపాదకులు శ్రీ డి. యల్. నారాయణ, "శ్రీ ధన్వంతరి" పత్రిక ఉపసంపాదకులు శ్రీ గూడూరు నమశ్శివాయ మున్నగువారు హాజరైనారు.

ఆయుర్వేదవ్యాప్తికై పత్రికలు చేయవలసిన కర్తవ్యమును గురించి పత్రికల అభివృద్ధికై ప్రభుత్వ సహకారం, ప్రస్తుత పరిస్థితులలో సంఘనిర్మాణం మున్నగు విషయములను గురించి పలువురు మాట్లాడారు.

తమ సంఘాన్ని "ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద పత్రికల సంపాదకుల సంఘమని' పిలుచుటకు తీర్మానించారు.

ఈ సంఘమునకు అధ్యక్షులుగా శ్రీ వేటూరి శంకరశాస్త్రి, ఉపాధ్యక్షులుగా కవిరాజమోహన్, కార్యదర్శిగా శ్రీ కంభంమెట్టు విష్ణువర్ధనరావు, మిగిలిన పత్రికాసంపాదకులందరు సభ్యులుగా నుండుటకు తీర్మానించారు.

సంఘం నియమావళిని త్వరలోచేయాడానికి శ్రీయుతులుకంభంమెట్టువిష్ణువర్ధనరావు కవిరాజ మోహన్, గూడూరి నమశ్శివాయ, డి. యల్. నారాయణగార్లతో ఉపసంఘాన్ని నియమించారు.

విజయవాడ వద్ద రెండవ రైలు వంతెన

1965 మధ్యభాగంనాటికి పూర్తికానున్నట్టు దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ వెల్లడి

నెల్లూరు సమీపంలో పెన్నానదిపై రెండవ వంతెనకు శ్రీ హెచ్. డి. సింగ్ ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నెల్లూరు, జూలై 7—

విజయవాడ వద్ద కృష్ణానదిపై రెండవ రైలు వంతెన నిర్మాణం వచ్చే ఏడాది మధ్యభాగం నాటికి పూర్తి కాగలదని దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ హెచ్. డి. సింగ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఇక్కడకు సమీపంలో పెన్నానదిపై రెండవ రైలు వంతెనకు శ్రీ సింగ్ నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. గూడూరు-చుండూరుల మధ్య జంటమార్గం దీనితో పూర్తయింది. మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు.

ఈశాన్యంగా వున్న రైల్వే మార్గంలో జంట మార్గం వేయడం మూలంగా ముఖ్యంగా మద్రాసు-విజయవాడల మధ్య ప్రయాణాలకు, రవాణాలకు కూడా ఒత్తిడి తగ్గగలదని శ్రీ సింగ్ తన ప్రసంగంలో వివరించారు. ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోగలరని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

ప్లానింగ్ కమిషన్ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడానికి రైల్వే కృషి చేస్తున్నదని శ్రీ సింగ్ చెప్పారు. కావున తాము కొత్త పథకాలను రూపొందించకూడదని ఆయన చెప్పారు. అయితే, దత్తర్థ ప్రణాళికలో ఎక్కువ నిధులు కేటాయింపు జరిగినట్లయితే, వెనుకబడిన ప్రాంతాలలో రహదారుల సౌకర్యాలు కలుగజేయడం, కొత్తగా అదనపు మార్గాలు చేపడతామని శ్రీ సింగ్ వివరించారు.

రైల్వే సాధించిన విజయాలను ఆయన ప్రస్తావించి, ఎక్కువ సొమ్ముతోను, ప్రజా సహకారంతోను ముమ్మందు ఇంకా ఎక్కువ సౌకర్యాలు సమకూర్చగలమని శ్రీ సింగ్ చెప్పారు.

డాక్టర్ గోపాలరెడ్డి మాట్లాడుతూ, నెల్లూరు నుంచి హైదరాబాద్ వెళ్ళే ప్రయాణీకులకు రైళ్ళలో స్థలం సౌకర్యం ఉండడంలేదని ఎప్పుడూ ఫిర్యాదు వున్నదన్నారు. యాత్రికుల రద్దీని తగ్గించడానికి రేణుగుంటనుంచి తిరుపతికి బ్రాడ్‌గేజి చేయాలని సూచించారు. ఆ విధంగా తిరుపతినుంచి హైదరాబాద్ కలుపుతూ ఎక్స్‌ప్రెస్ సర్వీస్ ఏర్పాటుచేసి రాయలసీమ జిల్లాలను రాజధానితో కలపాలని సూచించారు. నెల్లూరు జిల్లా మధ్య భాగంలో నుంచి రైలు మార్గం నిర్మాణం గురించి తన చిన్నతనం నుంచి వింటున్నానని, ఆ పథకం ఏమయినదీ ఎవరికీ తెలియదని డాక్టర్ గోపాలరెడ్డి అన్నారు. గూడూరు నుంచి భాజీపేటకు నాగార్జునసాగర్ మీదుగా కొత్త రైలుమార్గం వేయాలని ఇటీవల సూచన ఇరిగిందని, అయితే దానిని కూడా చేపట్టేటట్టు కనిపించడంలేదని డాక్టర్ గోపాలరెడ్డి వివరించారు.

దక్షిణ రైల్వే చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ బి. వి. రెడ్డి మాట్లాడుతూ, ఈ జంట మార్గం ఈ ప్రాంతీయులకే గాక, దేశమంతటికి కూడా లాభదాయకమని అన్నారు.

దక్షిణ రైల్వే చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ శ్రీ టి. ఎన్. దర్ మాట్లాడుతూ, జంటమార్గం ఒక పెద్ద పథకంలో భాగమని చెప్పారు. కృష్ణా నదిపై రెండవ రైలు వంతెన నిర్మాణం విజయవాడ రైల్వేయార్డ్ విస్తరణ పూర్తయిన తరువాత జంటమార్గాల పూర్తి ప్రయోజనం పొందగలరని ఆయన పేర్కొన్నారు.

దక్షిణ రైల్వే ఆర్థిక సలహాదారు శ్రీ రామారావు మాట్లాడుతూ, రైల్వే తన పనులు సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయగల నేదిరజువయిందన్నారు. జంటమార్గం ఉన్నత సాంకేతిక ప్రతిభతోకూడిన పని అన్నారు.

దక్షిణ రైల్వే చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) శ్రీ జి. పి. బారియర్ స్వాగతం చెబుతూ జంట రైలు మార్గం, పెన్నానదిపై రెండవ రైలు వంతెన నిర్మాణంలో ప్రదానాంశాలను వివరించారు. గూడూరు-చుండూరు మధ్య జంట రైలుమార్గం పొడవు 154.50 మైళ్ళు. దానికి 1,140 లక్షల రూపాయలు వ్యయమయినది.

పెన్నానదిపై రెండవ రైలు వంతెన పొడవు 2,424 అడుగులు. దానికి 25 లక్షల 25 వేల రూపాయలు వ్యయమయినది. వంతెన నిర్మాణం 1961 లో ప్రారంభ మయినది.

గుంటూరులో కృతి సమర్పణ సభ

గుంటూరు, జులై 7—స్థానిక శ్రీ ఏకాదండయ్య వంతులు హాలులో పదవ తేదీ సాయంకాలం నాలుగు గంటలకు శ్రీ రావెళ్ళ రామయ్య తాము రచించిన "మానవ జీవితము - గాంధి మహాత్ముడు" అను గ్రంథాన్ని కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యకు కృతి నిస్తారు.

ఈ కృతి సమర్పణ సభకు వైయాకరణ పండితులు శ్రీ దువ్వూరి వెంకటరమణ శాస్త్రి అధ్యక్షత వహిస్తారు. "ఆంధ్రజ్యోతి" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు గ్రంథావిష్కరణ చేస్తారు.

రేణిగుంటలో కార్మికులపై పోలీస్ కాల్పులు

ఒకరి మరణం

హైదరాబాద్, జులై 7—చిత్తూరు జిల్లా రేణిగుంటలో కిందటి శుక్రవారంనాడు జాతీయ మిల్లు కార్మికులపై పోలీసులు కాల్పులు జరపగా ముగ్గురు కార్మికులకు గాయాలు తగిలినవని అధికారపూర్వకంగా ఇక్కడికి చేరిన సమాచారం తెల్పుతున్నది.

గాయపడినవారిలో ఒకరు ఆసుపత్రిలో శనివారం సాయంకాలం మరణించారు.

ఆరుగురు పనివారల సర్వీసులను రద్దుచేసినందుకు నిరసనగా తిరుపతి కాటన్‌మిల్స్ ముందు కార్మికులు ప్రదర్శన జరుపుతున్నారట. ప్రదర్శకులు అక్రమ చర్యలకు దిగి మిల్స్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించినప్పుడు పోలీసులు కాల్పులు జరిపారట.

ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగానే వున్నదని పోలీసుసూపరింటెండెంట్ తెలియజేశారు. పోలీసు కాల్పులు జరిగిననాటినుంచి ఈ మిల్లు పనిచేయడంలేదు.

సినిమా టికెట్ల బ్లాక్‌మార్కెట్ : నిందితులకు జరిమానా

సికిందరాబాద్, జులై 7 — సినిమా టికెట్‌లను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించిన నేరంపై ఓర్డర్ అనే వ్యక్తికి, మరి నలుగురికి అయిదవనగర మేజిస్ట్రేట్ శ్రీ పి. రామకృష్ణ ఒక్కొక్కరికి 10 రూపాయల చొప్పున జరిమానా విధించారు.



బి.ఎస్.సి. స్కాలర్‌షిప్‌లకు దేశవ్యాప్తంగా జరిగిన పోటీలో మొదటివాడుగా నెగ్గిన శ్రీ కె. హరినారాయణ్, హయ్యర్ సెకండరీ పరీక్షలో ఉత్తీర్ణులైనవారిలో సైన్సు విద్యార్థ్యానికి అర్హులైనవారిని నిర్ణయించడానికి జరిగిన ఈ పోటీలో ఈ ఏడాది మొత్తం 354 మంది నెలకు 75 రూ.ల స్కాలర్‌షిప్‌ను గెలుచుకున్నారు

నెల్లూరులో మహిళా కళాశాల స్థాపన

విద్యాశాఖ డైరెక్టర్‌కు రెండులక్షల విరాళం అందింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, జులై 7—శ్రీమతి దొడ్ల కౌశల్యమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల కమిటి కార్యదర్శి శ్రీ ఎం. ఎ. శేషారెడ్డి మొన్న ఇక్కడ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ బుల్లెయ్యకు రెండు లక్షల రూపాయలకు డ్రాఫ్టు అందజేశారు.

నెల్లూరులో మహిళా కళాశాలను సత్వరంగా ప్రారంభించడానికి అవసరమయిన చర్యలు తీసుకోడానికై విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ బుల్లెయ్య, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ వి. సి. వామనరావు గార్లు తిరుపతి యూనివర్శిటీ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వంపాపతిరావుతో కలసి మొన్న ఇక్కడకు వచ్చారు.

ఈ బృందం పాత పోస్టాఫీసు రోడ్డులో వున్న జిల్లా పరిషత్ భవనాన్ని చూశారు. కొత్త కళాశాల వసతి సౌకర్యాలను తనిఖీ చేశారు. వారు వి. ఆర్. కళాశాలకు వెళ్ళి కళాశాల అధికారులతో చర్చలు జరిపారు. కొత్త మహిళా కళాశాలలో ఈ ఏడాది ప్రీ-యూనివర్శిటీ కోర్సులో చేరే బాలికల సంఖ్యను గురించి వారు చర్చించారు. భవన సౌకర్యానికి విద్యాశాఖ డైరెక్టర్, వైస్-ఛాన్సలర్‌లు సంతృప్తి వెలిబుచ్చారు.

సాధన సామగ్రికి ప్రభుత్వం సొమ్ము మంజూరు చేస్తుందని, త్వరలో ప్రిన్సిపాల్‌ను నియమిస్తుందని శ్రీ బుల్లెయ్య చెప్పారు.

కొత్త మహిళా కళాశాలతో 95 మంది బాలికలు చేరగలరని భావిస్తున్నారు.

ఆకాశవాణి

గురువారం, జులై 9

(శక 1886 ఆషాఢ 18)

విజయవాడ

357.1 మీ (840 కి లో సై)

ఉ॥ 6.30 శుభోదయం, ప్రసార విశేషాలు 6.40 ఆంగ్లంలోవార్తలు, 6.45 భక్తిరంజని: రామదాసు కీర్తనలు, 6.55 సూక్తి ముక్తావళి. 7.00 తెలుగులో వార్తలు, 7.15 చతురంగం. 7.30 కె. రాజమణి, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 ప్రాంజలి, 8.30 ఎస్. సూర్యనారాయణమూర్తి : క్లారినెట్, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే), 1.00 కె. రాజమణి, 1.30 వాద్య సంగీతం, 1.50 తెలుగులో వార్తలు. సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రస్తుతాంశం, 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.40 విరామ సంగీతం. 7.45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుంచి రిలే), 8.30 రేడియో న్యూస్ రీల్, 8.40 ఫిల్మ్ సంగీతం, 9.55 నేటి విశేషం, 9.00 అంగ్లములో వార్తలు, 9.25 విరామ సంగీతం, 9.30 అఖిలభారత రూపక కార్యక్రమం, 10.30 అంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (7.40 కి లో సై)

ఉ॥ 6.30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని (విజయవాడ నుంచి రిలే), 6.55 సూక్తి ముక్తావళి. 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంకీర్తనం, (భక్తిపాటలు), 7.30 లలిత సంగీతం, 7.45 సంగీత శిక్షణ, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 విజయవాడ వలె, 8.30 విజయవాడ వలె. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.30 లలిత సంగీతం. 1.50 తెలుగులో వార్తలు. సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయవార్తలు, 6.15 ప్రస్తుతాంశం, 7.00 తెలుగులో వార్తలు. 7.30 హైదరాబాద్ బి వలె, 7.45 రాగం తానం, పల్లవి (మద్రాస్ నుంచి రిలే), 8.30 రేడియో న్యూస్‌రీల్, 8.40 విరామ సంగీతం. 8.55 నేటి విశేషం, 9.00 అంగ్లంలో వార్తలు. 9.30 అఖిలభారత రూపక కార్యక్రమం, 10.30 అంగ్లంలో వార్తలు. 10.35 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

39.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6.30 హైదరాబాద్ ఎ వలె, 8.00 హైదరాబాద్ ఏ వలె, మ॥ 12.30 హైదరాబాద్ ఎ వలె, 1.00 కె. వటరాజన్, 1.35 హైదరాబాద్ ఎ వలె, సా॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, 6.20 గ్రామస్థుల కార్యక్రమం. 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 క్రీడారంగ సమీక్ష, 7.40 విరామ సంగీతం. 7.45 హైదరాబాద్ ఎ వలె, 8.45 ఈమానవు పాట: వి. సావిత్రీ దేవి, 8.50 విరామ సంగీతం, 8.55 హైదరాబాద్ ఎ వలె, 9.25 విరామ సంగీతం, 9.30 హైదరాబాద్ ఎ వలె, 10.35 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.45 మంగళగానం, 7.50 వి. లలితా శాస్త్రి : వయొలిన్, 8.00 మధుర గీతం. మ॥ 1.00 మహిళామండలి (స్త్రీల కార్యక్రమం). 1.30 గాన మంజరి, 1.50 గీతమంజరి. సా॥ 5.30 కారదా రాజభూషణం, 5.05 గీతమంజరి, 5.30 రేడియో న్యూస్ రీల్, 8.40 వాద్య సంగీతం, 9.00 కారదా రాజభూషణం, 10.30 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.8 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.40 అంగ్లంలో వార్తలు, 6.45 మద్రాస్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత మంజరి, 7.30 మద్రాస్ ఎ వలె, 8.00 అంగ్లంలో వార్తలు. మ॥ 12 00 కార్మికుల కార్యక్రమం, 1.00 జానకీ స్వామి నాథన్, 1.30 అంగ్లంలో వార్తలు. 1.40 గీతమంజరి, 1.50 తెలుగులో వార్తలు. సా॥ 5.30 పాశ్చాత్య సంగీతం, 6.00 అంగ్లంలో వార్తలు. 6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (అంగ్లం), 9.35 వి. లలితా శాస్త్రి : వీణ. 7.00 తెలుగులో వార్తలు, 7.15 వీణ, క్లారినెట్ : విలయ విద్వాంసులు, 7.30 జానకీ స్వామి నాథన్, 7.45 రాగం, తానం, పల్లవి, 8.30 శ్రోతలు కోరిన పాటలు, 8.55 నేటి విశేషం, 9.00 అంగ్లంలో వార్తలు, 9.30 అఖిలభారత రూపక కార్యక్రమం. 10.30 అంగ్లంలో వార్తలు,

కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజి విద్యార్థినుల కొత్త హాస్టల్ భవనానికి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ శివరామప్రసాద్, కేంద్ర రక్షణశాఖ ఉపమంత్రి కర్నల్ డి. ఎస్. రాజు, మెడికల్ కాలేజి పాలకవర్గం అధ్యక్షుడు శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్‌గార్లను కూడా చిత్రంలో చూడవచ్చు



ఆదివారంనాడు గుంటూరు పురపాలక సంఘంవారు తనకు చేసిన సన్మానానికి ఫిలిం నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు సమాధాన మిస్తున్న దృశ్యం. కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్యనుకూడా ఫొటోలో చూడవచ్చు

విజయవాడ అగ్నిబాధితులకు ఆర్. సి. ఎం. మిషనరీవారు పంపిన దుస్తులను మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ ఖుద్దూస్ ఈ నెల ఆరవ తేదీన వించిపేట ఎలిమెంటరీ స్కూలులో పంచిపెట్టినప్పటి చిత్రం

హైదరాబాద్‌లో డి. వి. ఎ. ఆచార్యకు సన్మానం

హైదరాబాద్, జులై 7— హైదరాబాద్ రవీంద్ర భారతి నేషనల్ థియేటర్‌లో డాక్టర్ డి. వి. ఎ. ఆచార్యకు ఇటీవల సన్మానం జరిగింది. సంగీత నాటక అకాడమీ వారు నిర్వహించిన పోటీలో శ్రీ ఆచార్య రచించిన "ఆంధ్రలో నాటకం, నాటకరంగం" అనే గ్రంథం ఉత్తమ మైనదిగా ఎన్నికైన సందర్భంలో ఈ సన్మానం జరిగింది. అకాడమీ అధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావు సభకు అధ్యక్షత వహించారు. అకాడమీ గౌరవ కార్యదర్శి శ్రీ పోణంగి శ్రీరామఅప్పారావు చక్కటి పరిశోధనాత్మక గ్రంథాన్ని సృష్టించిన శ్రీ ఆచార్యను అభినందించారు శ్రీ సూర్యచంద్రరావు డాక్టర్ ఆచార్యను పూలమాలాలంకృతునిచేసి, 500 రూపాయలు బహూకరించారు.

సన్మానానికి శ్రీ ఆచార్య సముచితరీతిని సమాధానమిచ్చారు.

అకాడమీ నిధినుంచి మూడువేలు వెచ్చించి ఈ గ్రంథం సర్వాంగ సుందరంగా ముద్రిస్తే వారికి పదివేలు ఆదాయం వచ్చే అవకాశ మున్నదని, ఈ అంశాన్ని అకాడమీ కార్యకర్తల దృష్టికి తెస్తున్నానని ఆయన అన్నారు.

ఈ సన్మాన సభకు ముందు సంగీత నాటక అకాడమీవారి జనరల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం, తేనేటివిందు జరిగాయి.

లీడ్స్ క్రికెట్ టెస్టు:

ఇంగ్లండ్ జట్టుపై ఏడు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా విజయం

లీడ్స్ జులై 7—

నిన్న ఇక్కడ ముగిసిన మూడవ క్రికెట్ టెస్టులో ఇంగ్లండ్ జట్టును ఆస్ట్రేలియా ఏడు వికెట్ల తేడాతో ఓడించి, ఈ పోటీలలో మొదటి విజయాన్ని సాధించింది.

ఇంగ్లండ్ రెండవ ఇన్నింగ్స్‌లో 229 పరుగులు మాత్రమే చేసింది. అంటే ఆస్ట్రేలియా ఈ టెస్టు గెలవడానికి రెండవ ఇన్నింగ్స్‌లో 109 పరుగులు మాత్రమే చేయవలసి వచ్చింది.

ఆస్ట్రేలియా 150 నిమిషాలలో మూడు వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. అయిదు రోజులు జరగవలసిన ఈ పోటీ నాలుగురోజులతోనే ముగిసింది.

ఇంతకు పూర్వం జరిగిన రెండు టెస్టు పోటీలు డ్రా అయినవి.

ఆఫ్‌స్పిన్నర్ టిట్మస్ ప్రతిభావంతంగా బౌలు చేయడంవల్ల ఆస్ట్రేలియా ఆటగాళ్లు 25 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయారు. కాని బాబీసింప్సన్ 30 పరుగులు చేసి, రెడ్‌పాత్ 58 (నాటౌట్) పరుగులు చేసి పెద్దతేడాతో ఇంగ్లండ్‌ను ఓడించగలిగారు.

ఇంగ్లండ్ నిన్న తన ఆఖరు ఆరు వికెట్లకు 72 పరుగులను కోల్పోయింది. శనివారం ఆట ముగిసేసరికి ఇంగ్లండ్ నాలుగు వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది.

ఇంకా రెండు టెస్టుపోటీలు ఓల్డు ట్రాఫర్డు (మాంచెస్టర్) ఓవల్ (లండన్) లలో జరగవలసి వున్నాయి.

ఇంగ్లండ్ రెండవ ఇన్నింగ్స్‌లో మెకింజి 3, కోల్లింగ్ 3 వికెట్లను, పీవర్స్ 3 వికెట్లను నష్టపరిచారు.

స్కోర్ వివరాలు :

ఇంగ్లండ్ (మొదటి ఇన్నింగ్స్) 268
ఆస్ట్రేలియా (మొదటి ఇన్నింగ్స్) 389
ఇంగ్లండ్ (రెండవ ఇన్నింగ్) బాయ్‌కట్ 4. ఎడ్రిచ్ 32. పారఫిట్ 6, బ్యారింగ్టన్ 85, డెస్టర్ 17, పార్క్స్ 23, గిఫర్డు 1, టైలర్ 15, టిట్మస్ 14, ట్రూమన్ (నాటౌట్) 14, ఫ్లావెల్ 5, ఎక్‌స్ట్రాలు 15, మొత్తం 229.

ఆస్ట్రేలియా (రెండవ ఇన్నింగ్స్) లారీ 1, సింప్సన్ 36. రెడ్‌పాత్ (నాటౌట్) 58. బర్గె 8, బూత్ 12, ఎక్‌స్ట్రాలు 2, మొత్తం మూడువికెట్ల నష్టానికి 111 పరుగులు.

రహీం ఫుట్‌బాల్ పోటీలు :

మూడవ రౌండ్‌లో సిటీకాలేజి జట్టు విజయం

హైదరాబాద్, జులై 7.— రహీం ఫుట్‌బాల్ పోటీ మూడవ రౌండులో నిన్న సిటీ కాలేజి పాత విద్యార్థులసంఘం నిన్న హైదరాబాద్ హీరోస్‌ను 9_0 తేడాతో ఓడించారు.

సిటీకాలేజి జట్టులో సెంటర్ ఫార్వర్డు కాంతిరాజ్ వరుసగా మూడు గోలులు చేశారు. మొత్తం ఆయన ఆరుగోలులు చేశారు. మిగిలిన గోలులను చాంద్, జేమ్స్, సయిద్ అహమ్మద్‌లు చేశారు.

ఈ పోటీలలో ఇంత స్కోర్ మరెప్పుడూ చేయలేదు.

పశ్చిమ జర్మనీకి అథెలిటిక్ జట్టు

14 మందిని పంపడానికి భారత సమాఖ్య నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 7—పశ్చిమ జర్మనీలో మూడు వారాలపాటు పర్యటించడానికి 14 మంది సభ్యులుగల అథెలిటిక్ జట్టును 21 వ తేదీన పంపాలని భారత అమెచ్యూర్ అథెలిటిక్ సమాఖ్య నిర్ణయించింది.

తమ దేశం ఒక అథెలిటిక్ జట్టును పంపవలసిందిగా కోరుతూ పశ్చిమ జర్మనీ అథెలిటిక్ సమాఖ్య అధ్యక్షుడు ఈ నెల రెండవ తేదీన ఒక లేఖ వ్రాశారు.

జులై 25 వ తేదీన జరగనున్న అంతర్జాతీయ పోటీలలో పాల్గొనడానికి వీలుగా భారత జట్టు 22 వ తేదీకి బాన్ చేరాలని ఆయన సూచించారు.

ఇది ఇలా వుండగా అఖిల భారత క్రీడా మండలివారు పశ్చిమ జర్మనీకి అథెలిటిక్ జట్టును పంపడానికి అనుమతించారు.

పశ్చిమ జర్మనీకి పంపే జట్టుకు ఇప్పటికి 12 మందిని ఈ సమాఖ్య నెలకొల్పు చేసింది.

మిక్స్‌డ్ డబుల్స్‌లో ఆస్ట్రేలియా విజయం

వింబుల్డన్ టెన్నిస్ పోటీలు సమాప్తి

లండన్, జులై 7— మొన్న ఇక్కడ ముగిసిన వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మహిళల సింగిల్స్ తప్ప మిగిలిన నాలుగు పతకాలను ఆస్ట్రేలియా గెలుచుకొన్నది.

పురుషుల సింగిల్స్, డబుల్స్, మహిళల డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ పోటీలలో ఆస్ట్రేలియా ఛాంపియన్‌షిప్ గెలుచుకొన్నది.

బాలుర సింగిల్స్ ఫైనల్స్‌లో అరబ్ రిపబ్లిక్‌కు చెందిన ఎక్‌షపీ సోలిమెట్ యూనియన్‌కు చెందిన కోరొబ్కొన్‌ను 0_6, 6_3. 6_3 తేడాతో ఓడించాడు.

బాలికల సింగిల్స్ పోటీలో మిస్ ఏ. హార్డ్‌విక్ (అమెరికా) మిస్ సు బిరాట్స్ (మెక్సికో)ను 6_3, 6_1 తేడాతో ఓడించాడు.

మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్స్‌లో స్టోలె, మిస్ టర్నర్ (ఆస్ట్రేలియా)లు ఫ్లెచర్, మిస్ స్మిత్‌లను 6_4, 6_4 తేడాలో ఓడించారు.

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్

శ్రీ శివరామప్రసాద్ అధ్యక్షతను కొత్త కార్యవర్గం ఎన్నిక

గుంటూరు, జులై 7— ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మొన్న ఇక్కడ జరిగింది. ఈసమావేశంలో ఈక్రింది వారితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు :

ప్రధాన పోషకుడు : గవర్నర్ శ్రీ పట్టం థానుపిళ్లై.

పోషకులు : విజయనగరం మహారాజ కుమార్, కర్నల్ సి. కె. నాయుడు, శ్రీ ఎం. హనుమంతరావు, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ వెంకటగిరి కుమారరాజా, శ్రీ శివకుమార్ లాల్.

అధ్యక్షుడు : రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శివరామప్రసాద్, ఉపాధ్యక్షులు, శ్రీయుతులు ఎం. ఆర్. అప్పారావు, వై. అబ్బయ్య, జె. చంద్రమౌళి, బి. వి. ప్రసాద్, ఎస్. వై. కొత్వాల్.

కార్యదర్శి : శ్రీ కె. సుబ్బయ్య పిళ్లై. కోశాధికారి : శ్రీ ఎస్. ఎస్. ఆర్. పంతులు. మండల కార్యదర్శులు : సెంట్రల్ జోన్, శ్రీ టి. రత్తయ్య. నార్త్ జోన్: శ్రీ సుదర్శనరావు. సౌత్ జోన్ : శ్రీ రామచంద్రరావు.

కార్యవర్గం : ఉమూల్ టీగ్, గుంటూరు, రిక్రియేషన్ క్లబ్, హిందూ కాలేజి, బి. ఎస్. సి. సి. (నెల్లూరు). తిరుపతి క్రికెట్ క్లబ్, కర్నూల్ బ్లూస్, అనంతపురం క్రికెట్ క్లబ్, దానవాయిపేట క్లబ్, బ్లాక్ పర్ప్స్ క్లబ్ (ఏలూరు).

ట్రిబ్యునల్ : శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు, శ్రీ ఎ. మాధవరావు.

ధరలు

విజయవాడ, జులై 7—

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	170_00
పాతవి	210_00
రాజమండ్రిలో కొత్తవి	135_00
పాతవి	175_00
అమలాపురంలో కొత్తవి	135_00
పాతవి	170_00
పాలకొల్లులో కొత్తవి	140_00
పాతవి	184_00

బులియన్ మార్కెట్

సంది 1 కిలో గ్రా	246_00
10 గ్రా	2_50

బొంబాయి మార్కెట్

ఆముదం	181_12
వేరుశనగ	242_87
అవిసె గింజలు	44_84
ఆవగింజలు	141_75

నెల్లూరు జిల్లాలో ధాన్య సేకరణ

నిలిపివేయవలసిందిగా కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

నెల్లూరు, జులై 7 — నెల్లూరు జిల్లాలో బియ్యం ప్రొక్యూర్‌మెంట్‌ను వెంటనే నిలిపివేయవలసి దిగా కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రిని అర్థిస్తూ సింహపురి వాణిజ్య మండలివారు టెలిగ్రామ్ పంపారు. ప్రొక్యూర్‌మెంట్ తీసివేసిన తరువాత కూడా లెవీ బకాయిలను విడుదల యివ్వవలసిందిగా స్థానిక గ్రెయిన్ పర్చేజింగ్ సిబ్బంది కోరుతున్నారని వారు ఆరోపించారు.

బియ్యం లెవీ బకాయిల కోసం ప్రభుత్వం ఇంకా ఒత్తిడి చేస్తే తమకు వచ్చే నష్టాన్ని భర్తీ చేసుకోడానికి వ్యాపారులు బియ్యం ధరలను పెంచవలసి వస్తుందని మండలి హెచ్చరించింది.

ఖమ్మం జిల్లాలో వర్షాభావం

మెట్టపైర్లు పూర్తిగా దెబ్బతిన్నట్టు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుని వివరణ

ఖమ్మం, జులై 7—ఖమ్మంజిల్లాలో వరి పంట పూర్తిగా వర్షాలమీద, చెరువులమీద ఆధారపడివున్నదని. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు కురవక పోవడం మూలాన. వరినారు లభ్యమవక రైతులు చాలా ఆందోళన పడుతున్నారని. మెట్ట పంటలైన పెసర, వేరుశనగ మున్నగు పైర్లు కూడా పూర్తిగా దెబ్బతిన్నవని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ లక్కినేని నరసయ్య 'ఆంధ్రజ్యోతి' విలేకరితో చెప్పారు.

అన్ని తాలూకా కేంద్రాలలోను, కొన్ని ముఖ్య గ్రామీణ కేంద్రాలలోను కొత్త ధాన్యం డిపోలు ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నదనికూడా శ్రీ నరసయ్య పేర్కొన్నారు.

హైదరాబాద్, జులై 7—అఖిల భారత ఉత్పత్తిదారుల సంస్థ ఆంధ్రప్రదేశ్ కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈనెల పదకొండవ తేదీన ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ సమావేశానికి బోర్డు చైర్మన్ శ్రీ హన్స్‌రాజ్‌గుప్తా అధ్యక్షత వహిస్తారు, ఈ సంస్థ కేంద్ర కమిటీ సమావేశం కూడా అదే సమయంలో జరుగుతుంది.

హైదరాబాద్‌లో నెహ్రూ ఛాయాచిత్ర ప్రదర్శనం

ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జులై 7— భారతదేశాన్ని సంపన్నవంతం చేయాలన్న శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ స్వప్నాన్ని వాస్తవ రూపం ధరించేటట్టు చేయడానికి ప్రజలు కృషిచేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఉద్బోధించారు.

దేశాన్ని సౌభాగ్యవంతం చేయాలన్న లక్ష్యాన్ని సాధించడానికి శ్రీ నెహ్రూ గత రెండు దశాబ్దాలుగా పాటుపడిన మహనీయుడని ముఖ్యమంత్రి చెప్పారు.

"భారతరత్న నెహ్రూ" అనే పేరుతో ఇక్కడి ఎగ్జిబిషన్ క్లబ్ ఆవరణలో నిన్న ఏర్పాటు చేసిన నెహ్రూ ఛాయాచిత్ర ప్రదర్శనానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో మాట్లాడుతూ పైవిధంగా చెప్పారు.

ఈ ప్రదర్శనను స్థానిక ఎగ్జిబిషన్ సొసైటీ వారు ఏర్పాటు చేశారు.

ఎగ్జిబిషన్ సొసైటికి ఈ ఏడాదిలో అధ్యక్షుడుగా వున్న రాష్ట్ర పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి శ్రీ ఎ. నీ. నుబ్బారెడ్డి సొసైటి తరపున నెహ్రూ స్మారక నిధికి 11,111 రూపాయల చెక్కును ముఖ్యమంత్రికి సమర్పించారు.

శ్రీ గౌతు లచ్చన్న పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, జులై 7— ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న సర్కారు జిల్లాలో ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు పర్యటించి పార్టీ కార్యకర్తల, పౌరుల సమావేశాలలో ప్రసంగిస్తారు.

శ్రీ లచ్చన్న తన పర్యటన సందర్భంలో గుంటూరు, విజయవాడ, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి పట్టణాలను సందర్శిస్తారు.

లీకోల్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రి, పంజాబ్ ఇరిగేషన్ మంత్రులతో, గుజరాత్, మైసూరు ముఖ్యమంత్రులతో ఇండియా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ జులై 22 వ తేదీన ఢిల్లీలో సమావేశమౌతుందని పాట్నా వార్త.

రాజమండ్రి : శ్రీకృష్ణాలో
నేడే చూడండి!
తదుపరి చిత్రం :
పూజా : వైజాగ్
హరిహరమహాల్ : గుంటూరు
ఈ చిత్రం పూజా ప్రొడక్షన్స్ రిలీజ్

Printed and Published by K.L.N Prasad at Andhra Printers Ltd., Vijayawada-2,
Editor: Narla Venkateswara Rao.

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నాలుగు క్షయ వైద్యశాలలు

ఆదిలాబాద్, సంగారెడ్డి, మచిలీపట్నం, కరీంనగర్‌లలో స్థాపనకు సంకల్పం

('ఆంధ్రజ్యోతి' ప్రతినిధి) హైదరాబాద్, జులై 7—

రానున్న రెండేళ్ళలో ఆదిలాబాద్, సంగారెడ్డి, మచిలీపట్నం, కరీంనగర్‌లలో ఒక్కొక్కటి చొప్పున నాలుగు క్షయ వైద్యశాలలను స్థాపించడానికి సంకల్పించినట్లు నేడు అసెంబ్లీలో ఆరోగ్య మంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ తెలియజేశారు

శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.

శ్రీ పి. వి. చౌదరి అడిగిన ప్రశ్నకు మద్యనిషేధశాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు బదులు చెబుతూ, విదేశ మద్యాన్ని ఉత్పత్తిచేయడానికి ఒక ప్రయివేట్ పార్టీకి లైసెన్సును మంజూరు చేసినట్లు తెలియజేశారు. లైసెన్సుకోసం పెట్టుకున్న పెక్కు దరఖాస్తులు పరిశీలనలో కలవని ఆయన అన్నారు.

శ్రీ ఎస్. వెంకటస్వామి అడిగిన ప్రశ్నకు మునిసిపల్ పరిపాలన శాఖా మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య సమాధానమిస్తూ, దేవాలయాలలో ప్రవేశానికి అధికార మిచ్చే ముద్రాను చట్టాన్ని తెలంగాణా ప్రాంతానికి విస్తరింపజేసే సమస్యను అత్యయిక పరిస్థితి ముగిసిన తర్వాత పరిశీలించగలమని తెలిపారు.

షెడ్యూల్డు జాతుల ఆర్థిక సహాయ సంస్థ నిర్వహణ

ఆంధ్ర షెడ్యూల్డు జాతుల సహకార ఆర్థిక సహాయ సంస్థ నిర్వహణ విషయమై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తున్నప్పుడు ముఖ్యమంత్రి జోక్యం కలిగించుకొని తాను వచ్చేనెలలో విశాఖపట్నం సందర్శించినప్పుడు ఈ సంస్థకు సంబంధించిన అన్ని వ్యవహారాలను పరిశీలించగలనని చెప్పారు.

ఈ సంస్థకు అమ్మిన వస్తువులకు షెడ్యూల్డు జాతులు న్యాయమైన ధరలను పొందడంలేదని తనకు ఫిర్యాదులు చేరినవని ముఖ్యమంత్రి ప్రకటించారు.

గ్రామీణ గృహనిర్మాణ పథకం

హరిజనులకు ఉద్దేశించిన గ్రామీణ గృహనిర్మాణ పథకాన్ని తృతీయ ప్రణాళికనుంచి మినహాయించవలసి వచ్చిందని శ్రీ ఎస్. మోహన్‌రావు ప్రశ్నకు సమాధానంగా సాంఘిక సంక్షేమ మంత్రి తెలిపారు.

కేంద్ర పరిశీలక బృందంవారు ఈ పథకాన్ని విమర్శించారని సూచించారనికూడా మంత్రి చెప్పారు.

ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధంచేసే చర్యలు

మొదటిసారిగా నియామకం లేదా ప్రొమోషన్ జరిగిన నిమ్నత ఒక ఏడాదిలోపల పని చేసిన ఉద్యోగులందరి సర్వీసులను క్రమబద్ధం చేయడానికి చర్యలను తీసికొంటున్నట్టు ఒక ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి తెలిపారు.

మూడేళ్ళపాటు పనిచేసిన వారినందరిని శాశ్వత ఉద్యోగులుగా పరిగణించాలని కిందటి సంవత్సరం అక్టోబర్ 16 వ తేదీన ఉత్తరువును జారీ చేసినట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు.

కృష్ణా జిల్లాలో అదనపు వయోజన విద్యా కేంద్రాలు

కృష్ణా జిల్లాలో అదనపు వయోజన విద్యా కేంద్రాలను ప్రారంభించే ప్రతిపాదన పరిశీలనలో కలదని శ్రీ పేట బాపయ్య ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ జి. రామారావు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులు చెబుతూ, విజయవాడలోని ఒకే ఒక ప్రయివేట్ స్కూల్ మేనేజర్ తన పాఠశాలను ప్రభుత్వానికి అప్పగించడానికి నిరాకరించారని తెలిపారు.

పునరావాస శిబిరాలు

అక్రమంగా ప్రవేశించేవారిపై తీవ్ర చర్యలు

న్యూఢిల్లీ, జులై 7—తూర్పు పాకిస్తాన్ కాందిశీకులకు ఉద్దేశించిన పునరావాస శిబిరాలలో అక్రమంగా ప్రవేశించి స్వలాభాన్ని పొందడానికి ప్రయత్నించేవారిని తీవ్రంగా శిక్షించడానికి కేంద్ర పునరావాస మంత్రిత్వశాఖ తగు చర్యలను తీసికొన్నది.

ఇంతవరకు అయిదు లక్షలమంది కాందిశీకులు సరిహద్దును దాటి భారత భూభాగంలోనికి ప్రవేశించారు. వారిలో నూటికి 50 మందిని సహాయ శిబిరాలలో వుంచారు.

ప్రభుత్వంతోపాటు ప్రయివేట్, ప్రజా సంస్థలు కాందిశీకుల ఆహార, వైద్య, నివాస సదుపాయాలను కలిగించడంలో విశేషంగా కృషి చేస్తున్నాయి.

అయితే దురదృష్ట వశాత్తు సంఘ వ్యతిరేక శక్తుల ప్రయత్నాల ఫలితంగా ఈ కృషికి ఆటంకం కలుగుతున్నందువల్ల ఆ శక్తుల యత్నాలను నిరోధించడానికి ప్రభుత్వం చర్యలను తీసికొన్నది.

ఆంధ్రలో పి.ఎస్.పి. సభ్యులు, కార్యకర్తలు

కాంగ్రెస్‌లో చేరవలసిందిగా శ్రీ శీలం సిద్దారెడ్డి ఆహ్వానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 7— వివిధ రాష్ట్రాలలో ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి నిర్ణయించడం ముదావహమని, ఆ విధంగానే ఆంధ్రప్రదేశ్‌లోని పి. ఎస్. పి. సభ్యులు, కార్యకర్తలు కూడా కాంగ్రెస్‌లో చేరవలసిందిగా కోరుతున్నానని ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ శీలం సిద్దారెడ్డి నిన్న ఇక్కడొక ప్రకటనలో తెలియజేశారు.

పి. ఎస్. పి, సభ్యులు తాము కాంగ్రెస్‌లో చేరడానికి అభిలషిస్తున్నట్టు వ్యక్తిగత హోదాలోనే దరఖాస్తులు పంపవచ్చునని, ప్రాథమిక సభ్యత్వం విషయంలో రెండేళ్ళ నిబంధనను సడలించ వలసిందని కూడా వారు తమ దరఖాస్తులలో కోరవచ్చునని పై ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ దరఖాస్తులను ప్రదేశ్ కాంగ్రెస్ పరిశీలించి, అఖిల భారత కాంగ్రెస్‌కు సిఫారసు చేయగలదని ఆయన తెలియజేశారు.

ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరవలసిందిగా శ్రీ సిద్దారెడ్డి తన ప్రకటనలో మరొకసారి విజ్ఞప్తి చేశారు.

జౌళి పరిశ్రమలో పని గంటల హెచ్చింపు

ప్రభుత్వంచే ప్రతిపాదన పరిశీలన

న్యూఢిల్లీ, జులై 7—జౌళి పరిశ్రమలో పని గంటలను హెచ్చించడానికి, కార్మికులకు వారాంతపు సెలవుల నివ్వడానికి సంబంధించిన ఒక ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

తృతీయ ప్రణాళికలో నిర్దేశించిన స్థాయికి వస్త్రాల ఉత్పత్తిని హెచ్చించడానికి ఉద్దేశించిన ఈ ప్రతిపాదనను గురించి జులై 29, 30 తేదీలలో బెంగుళూరులో జరిగే భారతీయ కార్మిక మహాసభ 22 వ సమావేశంలో చర్చిస్తారు.

ప్రస్తుత ప్రతిపాదన రీత్యా పనిగంటలను రోజుకు ఒక గంటను హెచ్చిస్తారు, అంటే మొత్తం తొమ్మిదిగంటలు పనిచేయవలసి వుంటుంది. తొమ్మిదవ గంటకు ఓవర్‌టైమ్ వేతనం చెల్లిస్తారు. అంతే కాకుండా కార్మికులందరికీ ఆదివారంనాడు సెలవు యిచ్చేబదులు ప్రతి కార్మికునికి వారంలో ఏదో ఒకరోజును సెలవుగా ఇస్తారు.

కృష్ణాజిల్లా సోషలిస్టు, పి.ఎస్.పి. కార్యకర్తల సమావేశం

కొత్త పార్టీ ఏర్పాటుకు అడ్‌హాక్ కమిటీ ఎన్నిక

విజయవాడ, జులై 7—కృష్ణాజిల్లా సోషలిస్టు, ప్రజాసోషలిస్టు కార్యకర్తల సమావేశం మొన్న ఇక్కడ జరిగింది. శ్రీ ఘన నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సంయుక్త సోషలిస్టు పార్టీ జిల్లా అడ్‌హాక్ కమిటీని ఈదిగువ సభ్యులతో ఏర్పాటుచేశారు,

శ్రీయుతులు తుమ్మల చౌదరి (కార్యదర్శి). ఈమని కోటేశ్వరరావు. ఎ. వెంకటేశ్వరరావు (సంయుక్త కార్యదర్శులు). టి. కె. మూర్తి. డి. లక్ష్మణరావు, యం, నారాయణ. దాసరి కమలాకరరావు, టి. విపించంద్రపాల్, కె వెంకటేశ్వరరావుగార్లు. డాక్టర్ లక్ష్మణరావు కార్యదర్శిగా విజయవాడ పట్టణం అడ్‌హాక్ కమిటీ కూడా ఏర్పాటైనది.

1957 సంవత్సరం నుంచి పి. యస్. పి. తో యెట్టి సంబంధం లేకుండా కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొంటున్న శ్రీ భూపతి కోటేశ్వరరావు ఆంధ్రనుంచి దాదాపు వెయ్యిమంది పి. యస్. పి. కార్యకర్తలతో కాంగ్రెస్‌లో చేరనున్నట్టు వస్తున్న వార్తలు వాస్తవానికి విరుద్ధమని. హాస్యాస్పదంగా వున్నవని సమావేశంలో తీర్మానించారు.

సికింద్రాబాద్ కేంద్రంగా నూతన రైల్వే మండలం ఏర్పాటు గురించి జరిగిన ప్రజాందోళనను గుర్తించి, ఆ కోర్కెను మన్నించడానికి సిద్ధపడిన రైల్వే మంత్రిని అభినందిస్తూ. ఆ రైల్వే మండలాన్ని అర్హులు నాటికి ఏర్పాటు చేయవలసిందిగా అభ్యర్థించారు.

రాజమండ్రి వద్ద రైలు రోడ్డు వంతెన నిర్మాణమునకు కేంద్ర ప్రభుత్వం విముఖత చూపడం దేశాభివృద్ధికి తీరని నష్టమని భావిస్తూ, ఈ సమస్యను తన నిరాహార దీక్షద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చిన యువకుడు శ్రీ రామమోహనరావును అభినందిస్తూ వెంటనే రైలు-రోడ్డు వంతెన నిర్మాణానికి పూనుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఇటీవల జరిగినముఖ్యమంత్రుల సమావేశం ఆహారధాన్యాల ధరలను అదుపు చేస్తామని హామీ యిచ్చిన అనంతరం కూడా ఆహార ధాన్యాలు, ఇతర జీవితావసర వస్తువుల ధరలు మరింత విపరీతంగా పెరిగిపోవడం పట్ల తమ తీవ్ర ఆందోళనను తెలియజేస్తూ, వెంటనే తగు చర్య తీసుకొన వలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య సమావేశంలో ప్రసంగిస్తూ, సంయుక్త సోషలిస్టు పార్టీకి అశాస్త్రమైన భవిష్యత్తు కలదని చెప్పారు.